Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345


VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 214 విశాఖపట్నం, 07 జూన్ 2024 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## 12న ప్రమాణ స్వీకారం చేస్తా



### ఇకపై మారిన చంద్రబాబును చూస్తారు

అమరావతి: ఎన్నికల్లో గెలుపొందిన తెదేపా ఎంపీలతో పార్టీ అధినేత, కాబోయే సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఉండవల్లిలోని తన నివాసంలో జరిగిన ఈ సమావేశంలో కేంద్రంలో మంత్రివర్గ కూర్పు.. తెదేపాకు ఉన్న ప్రాధాన్యం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఎవరూ అకాశంలో విహరించొద్దని గెలిచిన ఎంపీలకు స్పష్టం చేశారు. ప్రజలు నమ్మకంతో ఇచ్చిన విజయాన్ని బాధ్యతగా సమాజ సేవ చేసేందుకు వినియోగించాలని సూచించారు.

"ఇకపై మీరు మారిన చంద్రబాబును చూస్తారు. బ్యూరోక్రాట్స్ పాలన ఎంతమాత్రం ఉండదు. చంద్రబాబు మారరు అనే అపవాదు నాపై ఉంది. ఇకపై అలా ఉండదు.. మీరే ప్రత్యక్షంగా చూస్తారు. ఎంపీలందరూ తరచూ వచ్చి కలవండి. నేను బిజీగా ఉన్నా కూడా మీతో మాట్లాడుతా. నాకోసం ఈ ఐదేళ్లు నేతలు, కార్యకర్తలు ప్రాణాలిచ్చారు. కత్తి.. మీద పెట్టినా జై తెదేపా, జై చంద్రబాబు అన్నారు. అధికార

(మిగతా 2లో)

## ఒక చారిత్రాత్మకమైన విజయాన్ని రాష్ట్రానికి అందించారు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఒక చారిత్రత్మాకమైనా విజయాన్ని రాష్ట్రనికి అందించారు అన్నారు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు.. స్థానికి ఒక ప్రైవేట్ కళ్యాణమండపంలో మీడియాతో మాట్లాడారు..

పంచక్లర రాష్ట్రాన్ని ఎలాగయినా కాపాడు కోవాలని కూటమికి భారీ విజయాన్ని చేకూర్చారు.. పెందుర్తి ప్రజలు నన్ను ఆదరిస్తారని చెప్పడంతో జనసేన అధ్యక్షులు పవన్కళ్యాన్ నన్ను నమ్మి టికెట్ ఇవ్వడం జరిగింది.. ఆ నమ్మకాన్ని నిలబెట్టారు పెందుర్తి



ప్రజలు..

నాపై ఇంకా మరింత బాధ్యత పెరిగింది.. దానికి అనుగుణంగానే ఇక్కడి ప్రజలందరి ఋణం తీర్చుకుంటాను అని అన్నారు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు..

చాలామంది మిత్రులు ఇక్కడ లోకల్ నాంలోకల్ అని నన్ను అన్నారు.. కానీ పెందుర్తి గడ్డా పంచకర్ల అడ్డా అని తెలియజేసారు ఓటర్లు.. ప్రజలు ఎప్పుడు తప్పుచేయ్యరు.. విషయాలను గ్రహించి ఇక్కడ ఓటుతో సమాధానం చెప్పారు.. ఇక్కడ నన్ను ప్రోత్సహించిన తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు బిజెపి నాయకులకు క్రత్జతలు.. జనసేన నాయకులు, కార్యకర్తలు నా కుటుంబసభ్యులతో సమానం అన్నారు.

(మిగతా 2లో)

## ఇక ప్రతి శుక్రవారం కోర్టుకి జగన్ ?



అక్రమాస్తుల కేసులో సీబీఐ విచారణ ఎదుర్కొంటున్న వైసీపీ అధినేత జగన్ ఇకపై కోర్టుకు హాజరయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రిగా పరిపాలన పరమైన బాధ్యతల కారణంతో ఆయన ఇన్నాళ్లు కోర్టులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు పొందుతూ వచ్చారు. ఈ ఎన్నికల్లో వైసీపీ అధికారం కోల్పోవడంతో ఆయన సీఎం పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో ఇకపై ప్రతి శుక్రవారం నాంపల్లి సీబీఐ కోర్టులో సొంత ఖర్చులతో జగన్ హాజరవ్వక తప్పని పరిస్థితి ఉంది.

## మోదీ ప్రమాణస్వీకార మహోత్సవానికి విదేశీ నేతలు

దిల్లీ: తమ కూటమికి నాయకుడిగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు నరేంద్రమోదీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో.. ఆయన మూడోసారి బాధ్యతలు చేపట్టడం ఖాయమైంది. ఈ నెల జూన్ 9న ప్రధానిగా ఆయన ప్రమాణస్వీకార మహోత్సవం ఉండనుంది. దీనికి విదేశీ నేతలు హాజరుకానున్నట్లు సమాచారం.

పొరుగుదేశాలైన బంగ్లాదేశ్, శ్రీలంక, భూటాన్, నేపాల్, మారిషస్ అధినేతలకు మన ప్రభుత్వం నుంచి ఆహ్వానం ఉండొచ్చని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భారత ప్రభుత్వం నుంచి రణిల్ విక్రమసింఘేకు ఇప్పటికే ఆహ్వానం అందిందని శ్రీలంక అధ్యక్షుడి మీడియా కార్యాలయం వెల్లడించింది. దానిని తమ అధ్యక్షుడు అంగీకరించారని తెలిపింది. అలాగే బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాతో మోదీ ఫోన్లో మాట్లాడారని, ప్రమాణ స్వీకారకార్యక్రమానికి ఆహ్వానించారని దౌత్య వర్గాలు తెలిపాయి. మిగతా నేతలకు అధికారిక ఆహ్వానాలు వెళ్లనున్నాయని పేర్కొన్నాయి. 2014లో మోదీ మొదటిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో సార్క్ దేశాల అధినేతలు హాజరైన సంగతి తెలిసిందే. 2019లో బిమ్స్టెక్ దేశాల నాయకులు ప్రమాణస్వీకారానికి వచ్చారు.



## టీటీడీ ఛైర్మన్ రేసులో నాగబాబు, అశ్వినీదత్ తదితరులు..!





ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువు తీరుతున్న వేళ ఏపీలోన అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే టిటిడి చైర్మన్ పదవి పైన చర్చ జరుగుతుంది. టీటీడీ చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుంది అన్నది ఆసక్తికరంగా మారింది. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవికి కరుణాకర్ రెడ్డి రాజీనామా చేయడంతో, ఈ పదవి కోసం చంద్రబాబు పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్లుగా విశ్వసనీయమైన సమాచారం.

**టీటీడీ చైర్మన్ గా అశ్వనీదత్ పేరు**

తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవికి ప్రముఖ నిర్మాత, వైజయంతి మూవీస్ అధినేత అశ్వినీ దత్ ను ఎంపిక చేస్తారని ప్రధానంగా ఏపీలో చర్చ జరుగుతుంది. అశ్వనీ దత్ తో చంద్రబాబుకు ఉన్న సాన్నిహిత్యం కారణంగా ఆయనకు అవకాశం ఇవ్వొచ్చు అంటున్నారు. చంద్రబాబు అరెస్ట్ అయినప్పుడు, జైలుకు వెళ్లి కలిసిన అశ్వినీదత్ కష్ట సమయంలోనూ చంద్రబాబుకు మద్దతుగా ఉన్నారు.

**చంద్రబాబుకు మద్దతుగా అశ్వనీదత్**

ఈసారి టీడీపీ 160 స్థానాలు దక్కించుకుంటుందని మీడియాతో అన్నారు. ఆయన చెప్పిన మాట ప్రకారం కూటమి 164 స్థానాలు దక్కించుకుంది. ఎన్నికల సమయంలో బాబుకు మద్దతుగా ఒక వీడియో కూడా అశ్వినీ రిలీజ్ చేశాడు. దీంతో ఆయనకు చంద్రబాబు అవకాశం ఇస్తారేమో అని చర్చ జరుగుతుంది.

**టీటీడీ చైర్మన్ గా నాగబాబు పేరు**

అంతేకాదు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న నాగబాబు ఎన్నికల సమయంలో సీట్ల సర్దుబాటు నేపథ్యంలో, తాను పోటీ చేయకుండా తప్పుకున్నారు. కూటమి విజయం కోసం కీలకంగా పని చేశారు. ఈ క్రమంలో నాగబాబుకు కూడా తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా అవకాశం ఇవ్వడం పైన చంద్రబాబు పరిశీలిస్తున్నట్లుగా సమాచారం.

**ఓ టీవీ ఛానల్ యజమాని పేరు టీటీడీ రేసులో**

ఇదే సమయంలో ఓ టీవీ ఛానల్ అధినేతకు టిటిడి చైర్మన్ గా అవకాశం పైన చంద్రబాబు ఆలోచిస్తున్నట్లుగా తెలుస్తుంది. తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచిన ఆ టీవీ ఛానల్ అధినేతకు తొలి విడతగా రెండు సంవత్సరాలపాటు టీటీడీ చైర్మన్ పదవిని ఇవ్వనున్నట్లు తెలుగుదేశం పార్టీ వర్గాలలో చర్చ జరుగుతోంది. ఇక బిజెపి నుంచి గెలిచిన ఒక ఎంపీ పేరు కూడా టిటిడి చైర్మన్ రేసులో ఉన్నట్టుగా తెలుస్తోంది.

**టీటీడీ చైర్మన్ పదవిపై చంద్రబాబు కసరత్తు**

ఏది ఏమైనా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అవుతున్న వేళ నామినేటెడ్ పదవుల పైన పెద్ద ఎతున చర్చ

(మిగతా 2లో)

## గెటలిచిన ఎమ్మెల్యేల జాబితాను గవర్నర్‌కు అందజేసిన ఏపీ సీఈవో



అమరావతి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా నేతృత్వంలో భారత ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్, అదనపు సీఈవోలు పి. కోటేశ్వరరావు, ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్, కేంద్ర ఎన్నికల సంఘం అండర్ సెక్రటరీ సంజరు కుమార్, జాయింట్ సీఈవో ఎ.వెంకటేశ్వరరావు, సెక్షన్ ఆఫీసర్ రవీందర్ కుమార్ తదితరులు గురువారం రాజ్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను కలిసి 2024 సార్వత్రిక ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన శాసన సభ్యులుగా జాబితాను అందజేశారు.ఏపీ అసెంబ్లీని రద్దు చేస్తూ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆర్టికల్ 174 ప్రకారం మంత్రివర్గం సిఫార్సు మేరకు ఏపీ శాసనసభను రద్దు చేస్తూ నోటిఫికేషన్ విడుదలైంది. ఏపీలో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. టిడిపి 135, జనసేన 21, బిజెపి 8 అసెంబ్లీ స్థానాల్లో గెలుపొందాయి. దీంతో కొత్త ప్రభుత్వం కొలువుదీరేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## ఏపీకి డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులు ఎక్కడికి వెళ్లేదే లేదు



ఆంధ్రప్రదేశ్‌కు డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త ప్రభుత్వం రానున్న దృష్ట్యా డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులను రిలీవ్ చేయకూడదని నిర్ణయించింది. డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులు రిలీవ్ చేయాలని ఇప్పటికే పలువురు అధికారులు దరఖాస్తు చేసుకున్నారు. డిప్యుటేషన్‌పై వచ్చిన వారిపై గతంలో తెలుగుదేశం పార్టీ పెద్ద ఎత్తున విమర్శలు చేసిన విషయం తెలిసిందే.

## ఏపీ ఎన్నికల్లో అందుకే వైసీపీ ఓటమి



**అమరావతి:** ఏపీ ప్రజలు వైసీపీ అందించిన బెటర్ పాలన కంటే కూటమి నుంచి ఎక్కువ ఆశించడం వల్లే తాము ఎన్నికల్లో ఓటమి పాలయ్యామని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల వెల్లడి అనంతరం గురువారం విశాఖలో మీడియాతో మాట్లాడారు. ఫలితాలను ఆయన విశ్లేషిస్తూ రాష్ట్రంలో వైఎస్ జగన్ నేతృత్వంలో జరిగిన సంక్షేమం, అభివఅద్ధిని పారదర్శకంగా పాలన అందించామని తెలిపారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా కార్యక్రమాలు చేపట్టామని అయినా ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన ఓటమి తీర్పును అంగీకరిస్తున్నామని అన్నారు. వైసీపీ పాలనలో అసంపూర్తిగా మిగిలిపోయిన పథకాలను, పనులను వచ్చే కొత్త ప్రభుత్వం పూర్తి చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఎలాంటి అవినీతి లేని పాలన అందించామని, దానిని కొనసాగిస్తారని కోరుకుంటున్నామన్నారు.

కూటమి పాలన చూసిన తరువాత సమయం వచ్చినప్పుడు స్పందిస్తామని వెల్లడించారు. తమ కంటే మంచి పాలనను అందిస్తే ప్రశంశిస్తామని, లేని పక్షంలో ప్రజలతో కలిసి నిలదీస్తామని పేర్కొన్నారు. ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీలు మెగా డీఎస్సీ, ఓపీఎస్ హామీ , ఉక్కు పరిశ్రమ, ప్రత్యేక హెూదా తదితర వాటిని నెరవేర్చాలని సూచించారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విజయానంద్..!

**అమరావతి** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఐఏఎస్ అధికారుల పోస్టింగ్ లలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నట్లు సమాచారం. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి పదవీకాలం జూన్ నెలాఖరుకు ముగుస్తున్న నేపథ్యంలో కొత్త సీఎస్‌గా విజయానంద్‌ను నియమించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.



1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి కె. విజయానంద్ గత ప్రభుత్వంలో కొన్ని రోజులు అదనపు సీఎస్‌గా వ్యవహరించారు. బీసీ (యాదవ) సామాజిక వర్గానికి చెందిన విజయానంద్ ఉమ్మడి రాష్ట్రంలో నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలో కలెక్టర్‌గా, ఏపీ ట్రాన్స్ కో , ఏపీ జెన్ కో సీఎండీగా పనిచేశారు. రాష్ట్ర విభజన తదుపరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఎనర్జీ, ఐటీ మంత్రిత్వ శాఖల ముఖ్యకార్యదర్శి (ప్రిన్సిపల్ సెక్రెటరీ)గా పనిచేయడంతో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈవోగా బాధ్యతలు నిర్వహించారు. విజయానంద్ ప్రస్తుతం ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.

## ఏపీకి చల్లటి శుభవార్తను వినిపించిన వాతావరణశాఖ

నైరుతి రుతుపవనాలు క్రమంగా దేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరిస్తున్నాయి. ఏపీ, తెలంగాణ, ఒడిసా, కర్ణాటక, మహారాష్ట్రతోపాటు పశ్చిమ మధ్య బంగాళాఖాతం, మధ్య అరేబియా సముద్ర ప్రాంతాలకు కూడా క్రమక్రమంగా వీటి పరిమితి పెరుగుతోంది. ప్రధానంగా రాయలసీమలో భారీ వర్షాలు కురవడంతోపాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురవనున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడతాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.



ఉరుములు, మెరుపులు, పిడుగులు ఒకటి, రెండు ప్రాంతాల్లో సంభవించే అవకాశం ఉందన్నారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంగా గాలులు వీయనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రాబోయే మూడు రోజులు వాతావరణం ఎలా ఉంటుందో పరిశీలిద్దాం.

శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి జల్లులు కురుస్తాయి. కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో జల్లులు పడే అవకాశం ఉంది. గంటకు 30

(మిగతా 2లో)

# మంత్రులెవరు




అమరావతి: ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న చంద్రబాబు మంత్రివర్గంలో మిత్రపక్షాలైన జనసేన, భాజపా భాగస్వాములవుతాయా? చేరేటట్లయితే ఆ పక్షాల నుంచి ఎవరుంటారు? తెదేపా నుంచి ఎవరెవర్ని ఎంచుకుంటారు.. అన్న అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. తెదేపా అధికారంలోకి రావటంలో పాదయాత్ర ద్వారా క్రియాశీలకంగా వ్యవహరించిన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ఈసారి మంత్రివర్గంలో చేరతారా? పార్టీపరంగా కీలక బాధ్యతలు తీసుకుంటారా అన్న దానిపైనా చర్చ సాగుతోంది. అసాధారణ సంఖ్యలో సీట్లతో, భారీ మెజారిటీలతో ప్రజలు అధికారం కట్టబెట్టిన నేపథ్యంలో ఈసారి ఎలాంటి మొహమాటాలకూ పోకుండా 'క్లీన్' ఇమేజ్ ఉన్న వారి వైపు చంద్రబాబు మొగ్గు చూపే అవకాశముందని అంచనా. కొంతకాలంగా పార్టీలో యువతకు, బలహీనవర్గాలకు ప్రాధాన్యం పెరుగుతోంది.

మహిళలకు అదే స్థాయిలో ఇవ్వాలనుకున్నా.. కొన్ని పరిమితుల దృష్ట్యా సాధ్యపడటం లేదు. తాజా పరిణామాలతో ఈసారి సీనియర్ల కన్నా యువత, బలహీన వర్గాలు, మహిళలకు అధిక ప్రాధాన్యమిచ్చే అవకాశ ముందన్న చర్చ జరుగుతోంది. పార్టీ అభ్యర్థుల ఎంపికలోనూ ఈసారి గతంలోకన్నా ఎక్కువగా మహిళలు, యువతకు అవకాశమిచ్చారు. రాయలసీమలో కడప (మాధవీరెడ్డి), పుట్టపర్తి (సింధూరరెడ్డి), పెనుకొండ (సవిత) లాంటి చోట్ల మొదటిసారి మహిళలు పోటీ చేసి గెలుపొందారు. ఎస్సీల నుంచి బండారు శ్రావణిశ్రీ (శింగనమల), నెలవల విజయశ్రీ (సూళ్లూరుపేట), ఎస్టీల నుంచి శిరీషాదేవి (రంపచోడవరం), జగదీశ్వరి (కురుపాం) విజయం సాధించారు. బీసీల నుంచి గల్లా మాధవి (గుంటూరు పశ్చిమ), యనమల దివ్య (తుని), సవిత (పెనుగొండ) వంటి వారున్నారు. వీరిలో ఒకరిద్దరికి అవకాశం లభించొచ్చన్న చర్చ నడుస్తోంది.

వీరంతా యువతరానికి, రాజకీయాల్లో చొరవ చూపుతున్న కొత్త తరానికి ప్రతినిధులే. ఒకప్పుడు ఫ్యాక్షన్‌కు పేరొందిన రాయలసీమ నుంచి ఈసారి అధిక సంఖ్యలో మహిళలు ఎన్నికయ్యారు. యువతలో రెండోసారి శాసనసభ్యులుగా గెలిచిన వారికి అవకాశమివ్వాలనుకుంటే.. ఎస్సీ వర్గానికి చెందిన తంగిరాల సౌమ్య (నందిగామ), వంగలపూడి అనిత (పాయకరావుపేట) వంటి వారికి ప్రాధాన్యం లభించొచ్చు. పార్టీలో అత్యంత సీనియర్ నేత అశోకగజపతిరాజు కుమార్తె, విజయనగరం నుంచి గెలుపొందిన అదితి గజపతిరాజు పేరూ పరిశీలనలోకి రావచ్చు.

**సీనియర్లలో ఎవరికి చోటు?**

తెదేపాలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన శ్రీకాకుళం నుంచి అచ్చెన్నాయుడు, కూన రవికుమార్, విజయనగరం నుంచి కొండ్రు మురళీమోహన్, ఆర్.వి.ఎస్.కె.రంగారావు, కళా వెంకటరావు, విశాఖపట్నం జిల్లా నుంచి గంటా శ్రీనివాసరావు, అయ్యన్నపాత్రుడు, పల్లా శ్రీనివాసరావు, తూర్పుగోదావరి జిల్లా నుంచి యనమల రామకృష్ణుడు, చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, బుచ్చయ్య చౌదరి, పశ్చిమ గోదావరి నుంచి పితాని సత్యనారాయణ, నిమ్మల రామానాయుడు, రఘురామకృష్ణరాజు, కృష్ణా జిల్లా నుంచి పార్థసారథి, గద్దె రామ్మోహన్, కొల్లు రవీంద్ర, బోండా ఉమ, శ్రీరాం తాతయ్య, గుంటూరు జిల్లా నుంచి కన్నా లక్ష్మీనారాయణ, నక్కా ఆనందబాబు, శ్రావణ్‌కుమార్‌ల పేర్లు సహజంగా పరిశీలనలో ఉండొచ్చన్న చర్చ జరుగుతోంది. లోకేశ్ మంత్రివర్గంలో చేరతారా లేదా అన్న దాన్ని బట్టి గుంటూరు జిల్లాలో ఇంకొందరు సీనియర్ పేర్లు పరిశీలించొచ్చు.

ప్రకాశం జిల్లా నుంచి గొట్టిపాటి రవికుమార్, ఏలూరు సాంబశివరావు, బి.ఎన్.విజయ్‌కుమార్, డోలా బాల వీరాంజనేయస్వామి, నెల్లూరు జిల్లా నుంచి నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, చిత్తూరు జిల్లా నుంచి అమరనాథ్‌రెడ్డితోపాటు ఎస్సీ వర్గం నుంచి ఒకరిని పరిశీలనలోకి తీసుకునే అవకాశముంది. అనంతపురం జిల్లా నుంచి పయ్యావుల కేశవ్, కాలువ శ్రీనివాసులు, పరిటాల సునీత, కర్నూలు జిల్లా నుంచి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి, కడప జిల్లా నుంచి సుధాకర్ యాదవ్, మాధవీరెడ్డి, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి తదితరుల పేర్లు పార్టీ వర్గాల చర్చల్లో ఉన్నాయి. వీరే కాకుండా ప్రాంతాలు, వర్గాలు, యువత, మహిళల సమతూకం ఆధారంగా కొన్ని మార్పుచేర్పులు ఉండొచ్చు. కేంద్ర మంత్రివర్గంలో తెదేపా చేరే వీలుంది. ఎంపీల్లో ఎవరికి అవకాశమొస్తుందన్న దాని ఆధారంగా ఆయా వర్గాలు, జిల్లాల్లో కొందరి అవకాశాలకు గండిపడొచ్చు. మరికొందరికి ఛాన్సు దక్కొచ్చు.

**మైనారిటీల నుంచి..**

మైనారిటీల నుంచి ఎన్ఎండీ ఫరూక్ (నంద్యాల), నసీర్ (గుంటూరు తూర్పు), షాజహాన్ బాషా (మదనపల్లి) ఎన్నికయ్యారు. ఈ వర్గం అధికంగా ఉన్న 20 నియోజకవర్గాల్లోనూ ఎన్డీయే అభ్యర్థులు ఘనవిజయం సాధించిన నేపథ్యంలో మొదటి విడతలోనే ఒకరికి అవకాశం లభించొచ్చు.

**పవన్ కల్యాణ్ మంత్రివర్గంలో చేరతారా?**

జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మంత్రివర్గంలో చేరతారా? తన పార్టీ శాసనసభ్యులకే అవకాశమిచ్చి ఇతర బాధ్యతలు తీసుకుంటారా అన్న దానిపై ఇంకా పార్టీపరంగా స్పష్టత రాలేదు. మంత్రివర్గంలో చేరేటట్లయితే ఆయన స్థాయికి తగినట్లు ఉప ముఖ్యమంత్రి, కీలక శాఖలు తీసుకునే అవకాశముంది. జనసేన తరఫున ఎస్సీ, ఎస్టీ, బీసీలతోపాటు అగ్రవర్ణాల నుంచి ఎమ్మెల్యేలు గెలుపొందినందున ఒక్కో వర్గం నుంచి ఒక్కొక్కరు చొప్పున గరిష్ఠంగా నలుగురికి ప్రాతినిధ్యం లభించే వీలుందన్న చర్చ నడుస్తోంది. సీనియర్ ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ పేరు తప్పక ఉంటుందని భావిస్తున్నారు. బీసీల నుంచి కొణతాల రామకృష్ణ పేరు పరిశీలనకు రావచ్చు. మిగిలినవాటికి కాపు, బీసీ, ఎస్సీ/ఎస్టీ వర్గాల నుంచి పేర్లు పరిశీలించే వీలుంది. 2014లో భాజపా నుంచి నలుగురు ఎమ్మెల్యేలు గెలిస్తే ఇద్దరికి మంత్రివర్గంలో అవకాశమిచ్చారు. ఈసారి కమలం పార్టీ నుంచి 8 మంది గెలిచినా.. గరిష్ఠంగా ఇద్దరికే చోటు లభించొచ్చు. వీటికి సీనియర్ నేతలు సుజనాచౌదరి, కామినేని శ్రీనివాస్, సత్యకుమార్, పార్థసారథిల పేర్లు పరిశీలనలో ఉండొచ్చు. జనసేన, భాజపాల నుంచి ఏ జిల్లాలో, ఏ వర్గం నుంచి ఎవరిని ఎంచుకుంటారన్న దాన్నిబట్టి తెదేపా ఎమ్మెల్యేల అవకాశాలూ ప్రభావితమవుతాయి.

**మోదీ ప్రమాణస్వీకారం తర్వాతే..**

ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఈ నెల 12న ప్రమాణస్వీకారం చేసే అవకాశముందని తెదేపా వర్గాల సమాచారం. ఎన్డీయే పక్షాల తరఫున రాష్ట్రపతిని కలిసేందుకు ఈ నెల 7న చంద్రబాబు మరోసారి దిల్లీకి వెళ్లనున్నారు. 9న ప్రధానిగా మోదీ ప్రమాణస్వీకారం చేసే వీలుంది. దానికి కూడా హాజరయ్యాకే తిరిగి అమరావతికి వస్తారు. సమయం సరిపోదు కనుక చంద్రబాబు 9వ తేదీ బదులు 12న ప్రమాణస్వీకారం చేయొచ్చని, దీనికి ప్రధాని మోదీ సహా ఎన్డీయేలోని కీలక నేతలు హాజరయ్యే అవకాశముందని పార్టీ వర్గాల కథనం.

## కారు ఢీకొని.. పల్టీలు కొట్టిన మరో కారు

కంటోన్మెంట్ సికింద్రాబాద్ క్లబ్ వద్ద ఘోరప్రమాదం జరిగింది. కారు ఢీకొట్టడంతో మరో కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. గురువారం ఉదయం సికింద్రాబాద్ క్లబ్ వద్ద సిగ్నల్ పడిన సమయంలో రోడ్డు దాటుతున్న కారు.. అడ్డుగా వచ్చిన మరో కారును బలంగా ఢీకొంది. దీంతో డివైడర్‌పై నుంచి దూసుకెళ్లిన కారు మూడు పల్టీలు కొట్టింది. అదృష్టవశాత్తూ కారులోని ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు. సిగ్నల్ మారుతుందన్న తొందరలో డ్రైవర్ కారును వేగంగా నడిపినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో రెండు కార్లు ధ్వంసం అయ్యాయి. ప్రమాద దృశ్యాలు సీసీ కెమెరాల్లో నమోదా కాగా.. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

| పంచాంగం | |
|---|---|
| శుక్రవారం 07-06-2024 | |
| క్రోధి నామ సంవత్సరము | |
| ఉత్తరాయణం, గ్రీష్మరుతువు | |
| జ్యేష్ఠమాసం | |
| తిథి | : శు. పాడ్యమి సా. 04.58 |
| నక్షత్రం | : మృగశిర రా. 08.24 |
| వర్జ్యం | : ప. 04.53 ల 06.33 |

## బర్డ్ ఫ్లూతో ప్రపంచంలో తొలి మరణం.. ధ్రువీకరించిన డబ్ల్యూహెచ్ఓ



ప్రపంచంలో తొలి బర్డ్ ఫ్లూ మరణం మెక్సికో దేశంలో సంభవించింది. హెచ్5ఎన్2 బర్డ్ ఫ్లూ వేరియంట్ బారిన పడ్డ స్థానికుడు ఒకరు (25) ఇటీవల మరణించినట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ ధ్రువీకరించింది. జ్వరం, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు, విరేచనాలు, కడుపులో తిప్పడం తదితర సమస్యలతో బాధపడ్డ రోగి ఏప్రిల్ 24న కన్నుమూశాడు. బాధితుడు బర్డ్ ఫ్లూ బారిన పడ్డ విషయాన్ని మెక్సికో అధికారులు మే 23న ప్రపంచ ఆరోగ్య సంస్థకు సమాచారం అందించారు.

రోగికి వ్యాధి ఎలా సోకిందనే దానిపై సమాచారం లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. అయితే, మెక్సికోలోని కోళ్లల్లో హెచ్5ఎన్2 ఇన్ఫెక్షన్లు వెలుగు చూసినట్టు పేర్కొంది. మరి, కోళ్ల నుంచి మనిషికి ఈ వ్యాధి ఎలా వ్యాపించిందో నిర్ధారించడం కష్టంగా మారిందని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. ఇప్పటివరకూ ఈ వేరియంట్ మనుషులకు సోకడం దాదాపు అసాధ్యంగా భావించినట్టు పేర్కొంది.

మరోవైపు, అమెరికాలో బర్డ్ ఫ్లూకు చెందిన మరో వేరియంట్ వ్యాపిస్తోంది. పశువుల్లో ఈ వ్యాధి ప్రబలుతున్నట్టు అక్కడి అధికారులు తెలిపారు. కొందరు మనుషులు కూడా దీని బారినపడ్డట్టు తెలుస్తోంది. అయితే, ఇది రోగుల నుంచి ఇతరులకు వ్యాపిస్తోందనేందుకు ఇంతవరకూ ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదని అధికారులు పేర్కొన్నారు.

## చంద్రబాబును కలిసేందుకు సంజయ్, పీఎస్ఆర్, కొల్లి రఘురామిరెడ్డికి అనుమతి నిరాకరణ

అమరావతి: తెదేపా అధినేత, కాబోయే సీఎం చంద్రబాబును కలిసేందుకు యత్నించిన వివాదాస్పద ఐపీఎస్ అధికారులకు అనుమతి నిరాకరించారు. మర్యాదపూర్వక భేటీ పేరుతో రాగా పోలీసులు అడ్డుకున్నారు.

చంద్రబాబును కలిసేందుకు సీఐడీ చీఫ్ సంజయ్ యత్నించారు. కరకట్ట గేటు వద్దే కానిస్టేబుళ్లు ఆయన కారును ఆపి వెనక్కి పంపారు. చంద్రబాబుపై అక్రమ కేసుల నమోదులో సంజయ్ కీలకంగా వ్యవహరించారు. ఎన్నికల ఫలితాలు రాగానే విదేశాలకు వెళ్లేందుకు సెలవు పెట్టారు. అది కూడా రద్దయినట్లు సమాచారం. మర్యాదపూర్వక భేటీ పేరుతో సంజయ్ వచ్చిన విషయాన్ని అధికారులకు గేటు సిబ్బంది చెప్పారు. అనుమతి లేదని చెప్పడంతో ఆయన కారును వెనక్కి పంపారు.

ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు గురువారం ఉదయం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్దకు చేరుకోగా అనుమతి లేదని చెప్పారు. ఎన్నికల విధుల్లో అవకతవకలకు పాల్పడ్డారని ఆయన్ను ఎన్నికల సంఘం (ఈసీ) తప్పించింది. ఆ తర్వాత అనధికారికంగా కూడా వైకాపా కోసం పనిచేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు నివాసానికి వెళ్లే మార్గంలో ప్రధాన గేటు వద్దే కానిస్టేబుళ్లు పీఎస్ఆర్ కారును ఆపారు. లోపలికి అనుమతి లేదని స్పష్టం చేశారు. దీంతో చేసేదేమీ లేక ఆయన వెనుదిరిగారు.

మరో సీనియర్ ఐపీఎస్ అధికారి కొల్లి రఘురామిరెడ్డికి అనుమతి నిరాకరించారు. చంద్రబాబును కలిసేందుకు ఫోన్‌లో అధికారులను ఆయన అనుమతి కోరగా తిరస్కరించారు. నంద్యాలలో చంద్రబాబును అరెస్ట్ చేసే సమయంలో రఘురామిరెడ్డి కీలకంగా వ్యవహరించారు. ఎన్నికల సమయంలో వైకాపాకు విధేయుడిగా ఉన్నారంటూ ఈసీ ఆయనపై కొరడా ఝుళిపించింది. డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని ఆదేశించింది.

గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డికీ ఈ పరిస్థితే ఎదురైంది. వైకాపా ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరించారనే విమర్శలు ఆయనపై ఉన్నాయి. చంద్రబాబును కలిసేందుకు వెళ్లగా అనుమతి లేదని గేటు వద్దే పోలీసులు ఆయన కారును ఆపారు. దీంతో వేణుగోపాల్‌రెడ్డి వెనుదిరిగారు.



మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు. **అమరావతి, (విశాఖ సమాచారమ్)**

## సిక్కోలు సింహం కూన రవితో సనపల వరప్రసాద్ భేటీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆమదాలవలస శాసన సభ్యులు,మాజీ విప్ కూన రవి కుమార్ ను శ్రీకాకుళంలో గల ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ అధికార ప్రతినిధి,50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్ గురువారం నాడు శ్రీకాకుళం జిల్లాలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఇటీవల జరిగిన ఎన్నికలలో 35వేల మేజారిటీతో గెలుపొందిన కూన రవి కుమార్ ను వరప్రసాద్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.కళింగ సామజిక వర్గం నకు చెందినటువంటి కూన రవికుమార్ ను రానున్న రోజులలో మంత్రి వర్గంలో చూడాలని ఆశిస్తున్నట్లు వరప్రసాద్ తెలిపారు.విశాఖ ఉత్తర నియోజకవర్గంలో సుమారు 30వేల మంది ఓటర్లు కళింగ సామజిక వర్గం నకు చెందిన ప్రజలు ఉన్నారని వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి దాదాపుగా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచారని వరప్రసాద్ అన్నారు.భవిష్యత్తు లో సిక్కోలు సింహం కూన రవి అత్యున్నత పదవులు పొందాలని అన్నారు.ఈ సందర్భంగా కూన రవి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని,సైకో పాలన కు ప్రజలు స్వస్తి పలికారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సనపల రామచంద్ర రావు,చక్రి,పప్పల గౌరి,సీనియర్ న్యాయవాది సనపల నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## 12న ప్రమాణ స్వీకారం చేస్తా

పార్టీ ఒత్తిడికి ఎవరూ తలొగ్గలేదు. ప్రతి అంశాన్ని నేనే వింటా.. నేనే చూస్తా. ఇకపై రాజకీయ పాలన ఉంటుంది. ఎంపీలు, ఎమ్మెల్యేలంతా కలిసి పనిచేయాలి. అందరూ ఎవరి పరిధిలో వారు పనిచేయాలి. ఈ ఐదేళ్ల కార్యకర్తల ఇబ్బందులు మనోవేదన కలిగించాయి. నేతలు, కార్యకర్తల కృషి వల్లే పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ నెల 12న ప్రమాణ స్వీకారం చేస్తా. ఎంపీలంతా రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీలో పనిచేయాలి" అని చంద్రబాబు సూచించారు.

## ఒక చారిత్రత్మాకమయినా విజయాన్ని రాష్ట్రానికి అందించారు

పంచకర్ల రమేష్.. వై.సి.పి.లో కూడా చాలామంది ఇక్కడ నాకే పనిచేశారు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు పంచకర్ల.. ఇక్కడ పార్టీపారంగా కాకుండా వ్యక్తిత్వం పరంగా వై. సి. పి కార్యకర్తలు సహాయం చేశారు.. వారందరికీ కృత్ఙతలు చెప్తున్నాను అన్నారు పంచకర్ల రమేష్ బాబు.. తమ అధినాయకుడు పవన్ కళ్యాణ్ కు ధన్యవాదములు తెలియజేస్తున్నాను..

మా నాయకులు కానీ, కార్యకర్తలు కానీ ఎవరయినా తప్పులు చేస్తే నా దృష్టికి తెస్తే తక్షణ చర్యలు చేపడుతాను అన్నారు పంచకర్ల.. భావష్యత్తు చాలా అందంగా ఆనందంగా ఉండబోతోంది...

## టీటీడీ ఛైర్మన్ రేసులో నాగబాబు, అశ్వినీదత్ తదితరులు..!

జరుగుతుంది. ఇందులో ప్రధానంగా టిటిడి ఛైర్మన్ పదవి కోసం ఎవరిని ఎంపిక చేయాలి అన్న దానిపైన చంద్రబాబు పెద్ద కసరత్తే చేస్తున్నట్టు సమాచారం. ఈ బోర్డులో సభ్యులుగా నియామకం కోసం కూడా ఇప్పటికే మొదలుపెట్టారు టీడీపీ కూటమి పార్టీల నేతలు.

## ఏపీకి చల్లటి శుభవార్తను వినిపించిన వాతావరణశాఖ

నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయనున్నాయి.

శనివారం రాష్ట్రవ్యాప్తంగా మోస్తరు వర్షాలు కురుస్తాయి. కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో జల్లులు పడే అవకాశం ఉంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయనున్నాయి.

**దక్షిణ కోస్తా**

శుక్రవారం తేలికపాటి జల్లులు పడతాయి. కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో జల్లులు పడే అవకాశం ఉంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయనున్నాయి.

శనివారం మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. కొన్నిచోట్ల జల్లులు పడతాయి. కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో జల్లులు పడే అవకాశం ఉంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయనున్నాయి.

**రాయలసీమ**

శుక్రవారం మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. కొన్నిచోట్ల జల్లులు పడతాయి. కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో జల్లులు పడే అవకాశం ఉంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయనున్నాయి.

శనివారం మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. కొన్నిచోట్ల జల్లులు పడతాయి. కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో జల్లులు పడే అవకాశం ఉంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయనున్నాయి.

WORK FROM HOME
HEALTH, WEALTH & SECURITY OPPORTUNITY
ఇంటి నుండి పని చేయడం ద్వారా (హెల్త్ & వెల్త్)
అదనపు ఆదాయాన్ని సంపాదించడం కోసం... PART / FULL TIME
✓ గృహిణులు ✓ రిటైర్డ్ వ్యక్తులు ✓ విద్యార్థులు ✓ నిపుణులు ✓ వ్యాపారవేత్తలు ✓ ఉద్యోగులు
ఎటువంటి పెట్టుబడి లేకుండా రోజుకి 2 నుండి 3 గంటలు మీకు నచ్చిన సమయంలో...
మీకు నచ్చేవిధంగా... బిజినెస్ చేసుకుంటూ... అధిక ఆదాయం సంపాదించే అవకాశం...
దీనికి గాను ఎటువంటి విద్యార్హతలుగాని, అనుభవం గాని అవసరం లేదు.
NO BOSS / NO TARGET
మీ డబ్బు మాకు అక్కరలేదు. కొంచెం మీ సమయం మాకివ్వండి.
మా సెల్ నెంబరుకు మీ వివరాలు 9491359987 వాట్సప్ చేసి...
మా ఆఫీసుకు ఒక్కసారి వచ్చి .... పూర్తి వివరాలు అడిగి తెలుసుకోండి.
NO JOINING FEE | NO JOINING FEE

# పెరుగు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది



పెరుగు చాలా మంది ఇష్టపడే ఆహారం. దాని రుచి మరియు ఆరోగ్య ప్రయోజనాల కోసం చిన్నపిల్లల నుండి పెద్దల వరకు అందరూ తింటారు. వేసవిలో చాలా భారతీయ కుటుంబాలు పెరుగు మరియు పెరుగు ఆధారిత ఆహారాన్ని ఎందుకు తింటారో మీకు తెలుసా? సరే, దీనికి సాధారణ సమాధానం పెరుగులోని శీతలీకరణ గుణాలు. కానీ పెరుగులో ఈ తీపి పదార్థాన్ని జోడించడం వల్ల గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

అవును, పెరుగు సహజంగా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు గుండెపోటు మరియు స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

మధురమైన రహస్యం ఏమిటి? శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచుకోవడానికి వేసవిలో చల్లని ఆహారాన్ని తినాలని నిపుణులు సూచిస్తున్నారు. చాలా మంది శరీరాన్ని చల్లగా మరియు హైడ్రేట్ గా ఉంచే ఆహారాలు మరియు పానీయాలకు కట్టుబడి ఉండటానికి ఇది కారణం. అయితే, పెరుగు ఒక సాధారణ డైరీ ఆధారిత ఆహారం.

గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది పెరుగును పానీయంగా లేదా కొద్దిగా చక్కెర, ఉప్పు, మిరియాలు, జీలకర్ర పొడి లేదా కూరగాయలతో కూడా తీసుకోవచ్చు. పెరుగు తినడం వల్ల ఈ పద్ధతి రుచిని పెంచడమే కాకుండా సహజంగా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పెరుగులో తేనె కలిపి తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించే శక్తిమంతమైన ఔషధంగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. వేసవిలో పెరుగు మరియు తేనె తినడం అవసరం.

పెరుగు మరియు తేనె కలపడం ఎందుకు గొప్ప ఆలోచన? పెరుగులో సహజంగా ఆరోగ్యకరమైన పాల కొవ్వులు, ప్రొటీన్లు మరియు కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలో విటమిన్ డి స్థాయిని పెంచడానికి సహాయపడుతుంది. ఇది ధమనులలో అడ్డంకిని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అదనంగా, పెరుగు మరియు తేనె కలయిక సమర్థవంతమైన బరువు నిర్వహణలో సహాయపడుతుంది మరియు నడుములో కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గిస్తుంది. ఇది చాలా జీవనశైలి రుగ్మతల ఆవిర్భావానికి ప్రధాన కారణం.

చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది వీటన్నింటికీ మించి, పెరుగు మరియు తేనె కలిపిన ఫైటోకెమికల్స్ మరియు యాంటీ ఆక్సిడెంట్లు LDL స్థాయిలను (చెడు కొలెస్ట్రాల్) తగ్గించగలవు. ఇది కణాల పునరుత్పత్తి మరియు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షిస్తుంది. అయితే, ఈ ద్రావణాన్ని మీ ఆహారం లో చేర్చుకునే ముందు వైద్య సలహా తీసుకోవడం మంచిది.

గుండె జబ్బులకు పెరుగు మేలు చేస్తుంది పెరుగు కొలెస్ట్రాల్ ఏర్పడకుండా నిరోధిస్తుంది. తద్వారా అధిక రక్తపోటును నివారిస్తుంది. ఆహారంలో పెరుగును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు మరియు అధిక రక్తపోటు ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది, తద్వారా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. గుండె జబ్బుల సమస్యలు రావు.

# ఈ నీళ్లు తాగితే ఎప్పుడూ యంగ్‌గా ఉంటారు!



నీరు. మన శరీరంలోని అన్ని జీవక్రియలకు అవసరమైనది. సరిపడినన్ని నీళ్లు తాగితే మనకెదురయ్యే సగం ఆరోగ్య సమస్యలను ఇట్టే తగ్గించుకోవచ్చుట. ఆరోగ్య పరిరక్షణలో తగినంత నీరు తాగడం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. మనం సాధారణంగా కుండలో నీళ్లు, రాగి బిందెలో నీళ్లు తాగితే ఆరోగ్యానికి మంచిదని వింటూ ఉంటాం. మీరు ఎప్పుడైనా 'మూన్ ఛార్జ్‌డ్ వాటర్' గురించి విన్నారా. మూన్ ఛార్జ్‌డ్ వాటర్. శారీరక, మనసిక ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు అంటున్నారు.

**మూన్ ఛార్జ్‌డ్ వాటర్ అంటే**

దీన్నే లూనార్ వాటర్ అని కూడా అంటారు. ఒక గ్లాసు నీటిని పౌర్ణమి రోజు రాత్రంతా చంద్రుని కాంతిలో ఉంచాలి. ఈ నీరు చంద్రుని పాజిటివ్ ఎనర్జీని గ్రహించి చార్జ్ అవుతుందని నమ్ముతారు. చంద్రుడు కనిపించే ఏ రోజైనా మూన్ ఛార్జ్‌డ్ వాటర్ తయారు చేసుకోవచ్చు. చంద్రగ్రహణం రోజు మాత్రం మూన్ ఛార్జ్‌డ్ వాటర్ తయారు చేయవద్దు. ఆరోజు నెగటివ్ ఎఫెక్ట్స్ ఉంటాయని నమ్ముతారు. అలా చేసుకోలేని వారి కోసం కొన్ని సంస్థలు ప్రత్యేకించి మరీ ఇలా లూనార్ వాటర్ లేదా ఫుల్ మూన్ వాటర్‌ని తయారుచేసి అందిస్తున్నాయి.

**మూన్ ఛార్జ్‌డ్ వాటర్ ప్రయోజనాలు :**

పీరియడ్స్ టైమ్‌కి వస్తాయి. టైమ్‌కు పీరియడ్స్ రాని మహిళలు మూన్ ఛార్జ్‌డ్ వాటర్ తాగితే వారి సమస్య పరిష్కారం అవుతుంది.

**పీసీఓఎస్‌కు ఔషదం :**

పీసీఓఎస్ ఉన్న మహిళలు ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే మేలు జరుగుతుంది. పిసిఒఎస్ ఉంటే అసాధారణ స్థాయిలో ఆండ్రోజన్స్ (పురుష హార్మోన్లు) ఉత్పత్తవుతుంటాయి. ఇవి అండాశయాలపై చిన్న చిన్న సిస్టుల్లాగా కనిపిస్తుంటాయి. ఫలితంగా హార్మోన్ల స్థాయుల్లో హెచ్చుతగ్గులు ఏర్పడుతుంటాయి. దీనిని పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ అని కూడా అంటారు. మూన్ ఛార్జ్‌డ్ వాటర్ ఈ సమస్యకు చక్కని పరిష్కారం.

**యంగ్ లుక్ :**

మూన్ ఛార్జ్ వాటర్ చర్మాన్ని ఎక్కువ కాలం యవ్వనంగా ఉంచడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది.

**యాక్టివ్‌గా ఉంటారు :**

మూన్ ఛార్జ్‌డ్ వాటర్ మీ ఎర్జీని రీచార్జ్ చేస్తుంది. శరీరంలో మలినాలు తొలగించడంలో సహాయపడుతుంది.

**ఇలా తాగండి :**

ఖాళీ కడుపుతో దీన్ని త్రాగండి. నిద్రలేచిన తర్వాత, మీరు ఖాళీ కడుపుతో ఈ మూన్ ఛార్జ్‌డ్ వాటర్ తాగితే మంచిది. ఇది చాలా సులభమైన, ప్రభావవంతమైన మార్గం.

# విటమిన్ డి అధికమైతే ఏమవుతుంది?



విటమిన్ డిపై అనేక అపోహలు ఉన్నాయి. దీని కారణంగా చాలా మంది దీనిని ఎక్కువగా తీసుకోవడం వల్ల విటమిన్ డి టాక్సిసిటీ అనే పరిస్థితికి దారి తీస్తుంది. విటమిన్ డి ఎక్కువగా తీసుకుంటే కిడ్నీపై కూడా ప్రభావం పడుతుంది. అందువల్ల, విటమిన్ డి ప్రయోజనాల గురించి తెలుసుకోవడం ఎంత ముఖ్యమో, వాటిని సరైన మార్గంలో తెలియజేయడం చాలా ముఖ్యం.

**నిజం ఎంత ఉంది?** విటమిన్ డి చాలా మంచిదే కానీ, ఎంత వరకూ మంచిది, ఎంత మంచిది కాదని తెలిసి ఉండాలి. 19 నుంచి 70 సంవత్సరాల వయస్సు గల పెద్దలు 15mcg (600 IU), 71, అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారు 20 mcg(600 IU) (or 800IU) తీసుకోవాలి. 9 ఏళ్ళు, అంతకంటే ఎక్కువ వయసు ఉన్న వ్యక్తులకు, రోజువారీ పరిమితి 4,000 IU సప్లిమెంట్‌ను ఎంచుకు నేటప్పుడు సీసాపై ఉన్న IUని చెక్ చేయండి. దీని తర్వాత అసలు మీకు సప్లిమెంట్స్ అవసరమా కాదా అనేది డాక్టర్‌చే తెలుసుకోండి. విటమిన్ డి అధిక మోతాదు ఎప్పుడు ప్రమాదకరమే. విటమిన్ డీ మూత్రపిండాల సాధారణ పనితీరుని ప్రభావితం చేస్తుంది.

**విటమిన్ డి గురించి :** మీ విటమిన్ డిని ఆహారం ద్వారా పొందడమే మంచిది. గుడ్లు, చద్దార్ చీజ్, పాలు, తృణధాన్యాల వంటి బలవర్ధకమైన ఆహారాలు, పోర్టోబెల్లో పుట్ట గొడుగుల్లో విటమిన్ డీ అధికంగా ఉంటుంది. ఈ ఆహారాలు విటమిన్ డి కొంత వరకు అందిస్తాయి.

విటమిన్ డి ని సన్ షైన్ విటమిన్ అని పిలవడానికి ఓ కారణం కూడా ఉంది. హార్వార్డ్ హెల్త్ పబ్లిషింగ్ ప్రకారం, సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కాంతి మీ చర్మంలోని ఓ రసాయనాన్ని విటమిన్ డీ3గా మారుస్తుంది. విటమిన్ డీ3 మీ కాలేయం నుండి మీ మూత్రపిండాలకు బదిలీ చేయబడుతుంది. అక్కడ అది విటమిన్ డి ఉపయోగకరమైన రూపంలోకి మార్చబడుతుంది. అయితే దీని నుంచి మన చర్మాన్ని రక్షించుకోవడానికి SPF 15 సన్‌స్క్రీన్‌ని రాయడం, మనల్ని కవర్ చేసే బట్టలు ధరించడం చేయడం మంచిది. దీనివల్ల మీ చర్మంపై ఎలాంటి ముడతలు రావని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ చెబుతోంది. అదే విధంగా విటమిన్ డి రోగ నిరోధక శక్తిని పెంచుతుందని, డిప్రెషన్ వంటి వాటిని దూరం చేస్తుందని చెబుతున్నారు నిపుణులు. అయితే ఎంత మంచిదైనప్పటికీ ఇది మోతుదులోనే ఉండాలని సూచిస్తున్నారు.

# తలనొప్పిగా ఉందని టీ తాగుతున్నారా? జాగ్రత్త!



టీ తాగడం అనేది చాలా మందికి రీఫ్రెష్ డ్రింక్. ఎవరైనా కలిసినా, ఎవరి దగ్గరికి వెళ్ళినా ముందుగా టీ తాగుదామా అని అడుగుతారు. అంత ఇంపార్టెన్స్ ఉంది కాబట్టే చాలా మంది టీ తాగుతారు. అయితే, టీ తాగితే రీఫ్రెష్‌గానే ఉంటుంది. కానీ, రెగ్యులర్‌గా పాలతో తయారైన టీ తాగడం వల్ల సమస్యలొస్తాయి. కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి.

**అసిడిటీ :** కొన్ని ఫుడ్స్ తీసుకుంటే అసిడిటీ వంటి సమస్యలొస్తాయి. ఎక్కువగా టీ తాగితే అసిడిటీ సమస్యలొస్తాయి. ముఖ్యంగా పాలతో తయారైన టీతో అసిడిటీ, కడుపులో ఇబ్బంది, గ్యాస్ వంటి సమస్యలుంటాయి.

**డీ హైడ్రేషన్ :** పాలతో తయారైన టీని తాగితే డీహైడ్రేషన్ సమస్య వస్తుంది. టీలోని కెఫిన్ డీహైడ్రేషన్‌ని ఏర్పడేలా చేస్తుంది. టీ ఎక్కువగా తాగేవారికి ఈ సమస్య తప్పదు.

**బీపి :** రెగ్యులర్‌గా టీ తాగితే.. వారిలో బీపి కంట్రోల్‌లో ఉండదు. దీని వల్ల బీపి సడెన్‌గా పెరుగుతుంది. లేదా సడెన్‌గా తగ్గుతుంది. ఇలా జరగడం అంత మంచిది కాదు. కాబట్టి, మీరు ఎక్కువగా టీ తాగడాన్ని తగ్గించుకోవాలి.

**నిద్ర సమస్యలు :** పాలతో తయారైన టీ ఎక్కువగా తాగేవారు నిద్ర సమస్యల్ని ఫేస్ చేస్తారు. ముఖ్యంగా రాత్రి భోజనం తర్వాత, నిద్ర పోవడానికి ముందు కొన్ని గంటల ముందు టీ తాగితే సమస్య పెరుగుతుంది. టీలోని కెఫిన్ నిద్రలేమికి కారణమవుతుంది.

**డిప్రెషన్ :** శరీరం, మనసు అలసిపోయినప్పుడు టీ తాగాలనుకుంటాం. కానీ, ఎక్కువగా టీ తాగితే శరీరంలో అదో రకమైన టెన్షన్ పెరుగుతుంది. ఒత్తిడి, డిప్రెషన్, యాంగ్జైటీతో బాధపడేవారు ఎక్కువ తాగడానికి దూరంగా ఉండడం మంచిది.



**తలనొప్పి :** చాలా మంది తలనొప్పిగా ఉందని టీ తాగుతారు. కానీ, నిజానికి టీ తాగడం వల్లే తలనొప్పి పెరుగుతుంది. బాడీలో డీహైడ్రేషన్ కారణంగా తలనొప్పి ఉంటుంది. ఆ టైమ్‌లో టీ తాగితే తలనొప్పి ఎక్కువగా ఉంటుంది.

**మలబద్ధకం :** టీ అంటే లిక్విడ్ ఫుడ్ అని చెప్పొచ్చు. కానీ, పాలు ఎక్కువ పాలు కలిపిన టీ తాగడం వల్ల డీహైడ్రేషన్ ఏర్పడతుంది. దీంతో మలసంబంధ సమస్యలొస్తాయి. శరీర వ్యర్థాలను తొలగించకపోవడం వల్ల మలబద్ధకం రావొచ్చు.

# ఈ పాలు తాగితే బరువు పెరుగుతారు



**గ్లాసు పాలు తాగితే :** పాలల్లో ఆరోగ్యానికి ఉపయోగపడే ఎన్నో పోషకాలు ఉంటాయి. ఓ గ్లాసు పాలు తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగ్నుంది. అదే విధంగా చాలా మంది ఆరోగ్య సమస్యల్ని పాలు సమూలంగా దూరం చేస్తాయి. ఇందులోని అమైనో ఆమ్లాలు, కొవ్వు పదార్థాలు ముఖ్యంగా పిల్లలకి దివ్య ఔషధంలా పనిచేస్తాయి. అదే విధంగా గర్భిణీలు, పాలిచ్చే తల్లులు కూడా పాలు తీసుకోవడం చాలా ముఖ్యం. అయితే ఇందులోనూ మనం ఆరోగ్యకరమైన పాలు ఎంచుకోవడం చాలా ముఖ్యమని చెబుతున్నారు నిపుణులు.

**పాలలోని రకాలు :** నేడు మార్కెట్లో అనేక రకాల పాలు మనకి లభిస్తున్నాయి. ఫుల్ క్రీమ్, క్రీమ్‌లెస్, టోన్డ్ మిల్క్ ఇలా చాలా రకాల పాలు అందుబాటులో ఉంటున్నాయి. ఇందులో ఒక్కో రకం ఒక్కొక్కరికి ఉపయోగపడేవి. వీటిని మనం సరిగ్గా ఎంచుకోవాలని చెబుతున్నారు.

**ఫుల్ క్రీమ్ మిల్క్ :** పాల నుంచి కొవ్వుని వేరు చేయని పాలనే ఫుల్ క్రీమ్ పాలు అంటారు. ఈ పాలల్లో శరీరానికి ఉపయోగ పడే విటమిన్ డీ, ఎ, బీ1, పాస్ఫరస్, రైబోఫ్లేవిన్, కాల్షియంలు ఉంటాయి. ఈ పాలు చిన్నపిల్లలు, గర్భిణీలు, పిల్లలకు పాలిచ్చే తల్లులు తీసుకోవచ్చు. వీటిలో 3.5శాతం కొవ్వు ఉంటుంది. అయితే వీటిని తాగడం వల్ల మెదడుకు మేలు. ఎందుకంటే మనిషి మెదడు పూర్తిగా ఏర్పడడానికి కొవ్వు అవసరం. అందుకనే ఎదిగే పిల్లలకి ఈ పాలు చాలా అవసరమని నిపుణులు చెబుతున్నారు. బరువు పెరగాలనుకునేవారు వీటిని తీసుకోవచ్చు.

**నో ఫ్యాట్ మిల్క్ :** పాలలోని కొవ్వు తీసేసిన పాలనే స్కిమ్డ్ మిల్క్, లేదా నో ఫ్యాట్ మిల్క్ అంటారు. పాలు తాగితే బరువు పెరుగుతామని భావించే వారు ఈ పాలను తీసుకుంటే చాలా మంచిది. ఇందులోని పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి.

**ఆవు పాలా ? గేదె పాలా ?** ఇక పాల విషయంలో ఆవు పాలు, గేదె పాలు రెండింటిలో ఏవి మంచివంటే ఆవుపాలే మంచివని చెబుతున్నారు.

**వీరు తాగకూడదు :** అయితే ఓ వయసు వచ్చాక పాలు పడవు చాలా మందికి. వీటిని తాగడం వల్ల జీర్ణ సమస్యలు రావడం జరుగుతుంది. అలాంటి వారు పాలు తాగకపోవడమే మంచిదని చెబుతున్నారు నిపుణులు. అదే విధంగా మరికొంత మందికి శరీరతత్వాన్ని బట్టి పాలు పడవు. వారు కూడా పాల జోలికి వెళ్ళకపోవడమే మంచిదని చెబుతున్నారు.

# చాల సులభంగా మ్యాంగో మిల్క్ షేక్



మామిడికాయల సీజన్ కావడంతో అన్నిచోట్లా కాస్త తక్కువ ధరకే మామిడిపళ్లు లభిస్తున్నాయి. మామిడి పండ్ల సీజన్ ప్రారంభమైతే, మామిడి ప్రియులు రోజూ మామిడి పండ్లను తింటారు. అలాగే మామిడి పండ్లను నేడు ప్రపంచంలోనే అత్యధికంగా కోరుతున్న పండ్లలో ఒకటి. మామిడి పండ్లను అలాగే తింటున్నారా? తర్వాత కాస్త డిఫరెంట్ గా షేక్ చేసి తాగండి. మండే ఎండలో ఈ మామిడి మిల్క్ షేక్ తాగడానికి కొంచెం ఆహ్లాదకరంగా ఉంటుంది.

**అవసరమైనవి:** బాగా పండిన మామిడికాయ ముక్కలు - 1 కప్పు, పాలు - 1 1/2 కప్పులు (ఉడికించి చల్లార్చినవి) చక్కెర - 2 టేబుల్ స్పూన్లు, ఐస్ క్యూబ్స్ - కొద్దిగా.

**రెసిపీ తయారీ విధానం:**

ముందుగా మిక్సర్ జార్‌లో మామిడికాయ ముక్కలు, పంచదార తీసుకోవాలి. తర్వాత అందులో 1 1/2 కప్పుల పాలు పోయాలి. తర్వాత అందులో ఐస్ క్యూబ్స్ వేసి మూతపెట్టి బాగా గ్రైండ్ చేయాలి.

చిక్కగా కావాలనుకుంటే దాని ప్రకారం పాలు పోయాలి. నీళ్లలా ఉండాలంటే కొంచెం పాలు పోయండి. ఇప్పుడు రుచికరమైన మ్యాంగో మిల్క్‌షేక్ సిద్ధం.

# కుంకుమపువ్వు వల్ల లాభాలు



కుంకుమపువ్వు పురుషుల వైవాహిక జీవితానికి ఎంతగానో ఉపయోగపడతాయి. శరీర బలహీన సమస్యలతో బాధపడుతున్నవారికి విముక్తి కలిగిస్తుంది. అంతే కాకుండా ఇందులో ఉండే పోషకాలు శరీరాన్ని దృఢంగా చేస్తుంది. అయితే కుంకుమ పువ్వును రకరకాలు వినియోగిస్తారు. కొందరు ఆహారంలో వినియోగిస్తే మరి కొందరు దీనిని నానబెట్టిన నీటిని తాగుతారు. ఈ పువ్వును నానబెట్టిన నీటిని తాగడం వల్ల శరీరానికి చాలా ప్రయోజనాలు ఉంటాయి. కాబట్టి కుంకుమపువ్వు నీరు తాగడం వల్ల శరీరానికి కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం.

**ఈ వ్యాధుల నుంచి విముక్తి పొందవచ్చు:** భారత్‌లో కుంకుమ పువ్వును రకరకాలుగా వినియోగిస్తారు. ఇందులో ప్రోటీన్, కాల్షియం, ఫైబర్, మాంగనీస్, పొటాషియం, విటమిన్ ఎ, విటమిన్ సి వంటి పోషకాలు ఉంటాయి. కావున శరీరానికి శక్తి ఇవ్వడమే కాకుండా వ్యాధుల నుంచి రక్షిస్తుంది.

**మహిళలకు ఎంతో ప్రయోజనం:** పీరియడ్స్ సమయంలో చాలా మంది నొప్పులతో బాధపడుతూ ఉంటారు. ఈ సమస్య నుంచి విముక్తి పొందడానికి నాలుగైదు కుంకుమపువ్వులను నీటిలో వేసి మరిగించి, తాగితే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**చర్మానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది:** కుంకుమపువ్వు నీరు చర్మానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఈ నీటిని తాగడం వల్ల చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచి, ముఖానికి మొటిమలు రాకుండా చేస్తుంది.

# కడుపు నొప్పికి చిట్కాలు



మారుతున్న జీవనశైలి కారణంగా ప్రతి ఇంట్లో నాలుగురిలో ఒకరు గ్యాస్, అజీర్ణం, అసిడిటీ, కడుపు నొప్పి వంటి సమస్యలకు గురవుతున్నారు. ఈ సమస్యను ఎదుర్కోవటానికి అనేక ఔషధ అందుబాటులో ఉన్న ఆశించిన ఫలితాలు పొందలేకపోతున్నారు. అంతేకాకుండా అవి చాలా దుష్ప్రభావాలను కలిగిస్తున్నాయి. అయితే ఈ సమస్యల నుంచి విముక్తి పొందడాని పలు రకాల ఇంటి చిట్కాలు ఉన్నయని ఆయుర్వేద శాస్త్రంలో పేర్కొన్నారు. గ్యాస్, అజీర్ణం సమస్య నుంచి ఉపశమనం పొందడానికి ఏ ఆహార నియమాలు పాటించాలో తెలుసుకుందాం.

**అజ్వైన్:** గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను అధిగమించడానికి ఆకుకూరలను తినవచ్చని నిపుణులు తెలుపుతున్నారు.అంతేకాకుండా అజ్వైన్ ను నీటిలో మరిగించిన తాగాలని చెబుతున్నారు.

**జీలకర్ర నీరు:** జీలకర్ర నీరు కూడా కడుపు సమస్యను తొలగించడానికి సహాయపడుతుంది. ఇందుకోసం ఒక టీ స్పూన్ జీలకర్ర తీసుకు ని రెండు కప్పుల నీటిలో వేసి మరిగించాలి. ఇలా చేయం వల్ల అజీర్ణం వంటి సమస్యలు దూరమవుతాయి.

**ఇంగువ:** ఇంగువ కూడా గ్యాస్, అజీర్ణం, అజీర్ణం వంటి సమస్యల నుంచి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది.

**అల్లం:** అల్లంలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. జలుబునే కాకుండా గ్యాస్, అజీర్ణం వంటి సమస్యల నుంచి బయటపడేందుకు అల్లం దోహద పడుతుంది. ఇందుకోసం ఒక కప్పు నీటిలో అల్లం ముక్కలను వేసి మరిగించాలి. ఇప్పుడు ఈ నీటిని గోరు వెచ్చని వేడిగా ఉన్నప్పుడు మాత్రమే తాగండి.

**బేకింగ్ సోడా, నిమ్మకాయ:** కడుపు సమస్యలను తొలగించడానికి బేకింగ్ సోడా, నిమ్మకాయ సహాయ పడుతాయి. దీని కోసం, అర టీస్పూన్ బేకింగ్ పౌడర్‌లో సగం నిమ్మకాయ రసాన్ని కలపండి. తర్వాత అందులో నీళ్లు, ఉప్పు కలిపి తాగాలి.

# ఈవిఎంల తరలింపు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల లెక్కింపు ప్రక్రియ పూర్తి కావడంతో, ఈవిఎంలు, పోస్టల్ బ్యాలెట్లను గోదాములకు తరలించారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ మురళీకృష్ణ పర్యవేక్షణలో ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల సమక్షంలో బుధవారం సాయంత్రం ఈ ప్రక్రియ నిర్వహించారు. జిల్లా సూపరిండెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం వెనుక భాగంలో గల ఈవిఎం గోదాముల్లో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలకు వినియోగించిన ఈవిఎం మిషన్లను భద్రపరిచారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవిఎంలను గోదాములకు తరలించారు. ఈ ప్రక్రియలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 80 వార్డులో తెలుగుదేశం ఆధ్వర్యంలో విజయోత్సవాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి నాయకత్వంలో కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా స్థానిక 80 వార్డు విల్లూరి అక్కయ్య వీధిలో గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా సంఘం సభ్యులు విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశామని బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి విల్లూరి రమణబాబు తెలిపారు. 80 ఇంచార్జ్ బొడ్డేడ జోగినాయుడు ను పివి రమణ శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి అభినందనలు తెలియజేశారు. ఎన్నికలకు ముందు నుండి పీవీ రమణ దగ్గర ఉండి కార్యకర్తలు నాయకులను సమన్వయం చేసి చక్కనీ వాతావరణం లో ఎన్నికలకు సహకరించారని ఈ సందర్భంగా పాత 22 వ వార్డు అధ్యక్షులు రమణబాబు పివి రమణను శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమణబాబు మాట్లాడుతూ గత జీవీఎంసీ ఎన్నికల్లో తమ వార్డులో 2450 ఓట్లు తక్కువ రావడంతో కార్పొరేటర్ సీటు కోల్పోయామని, వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాల్ని బలంగా ప్రజల చైతన్య పరచడం వల్ల అసెంబ్లీ ఎన్నికల్లో 80 వార్డు పరిధిలో 6500 మెజార్టీని సాధించి కూటమి అభ్యర్థి రామకృష్ణ విజయానికి దోహదపడ్డామని, ఇన్చార్జి జోగి నాయుడుకు పివి రమణ కి ప్రత్యేకమైన అభినందనలు రమణ బాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బుద్ధ భువనేశ్వర్రావు బొడ్డేడ మురళి కర్రి మల్లేశ్వరరావు కాండ్రేగుల శ్రీను సోడాలు విల్లూరి సత్తిబాబు పెంటకోట చందర్రావు దాడి త్రినాథ్ బుద్ధ సంతోష్ బుద్ధ లక్ష్మి అప్పారావు బుద్ధ విశ్వనాథం దాడి వెంకటేష్ ఆళ్ల కోటేశ్వరరావు మల్ల వెంకట అప్పారావు విల్లూరి సత్యనరసింగరావు పిల్లా కాశి దాడి నూకేష్ దాడి నాయుడు మల్ల అడవి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో చంద్రబాబుతో బీసీ ఫైర్ బ్రాండ్ లీడర్ వేణుమాధవ్ విశ్వకర్మ



ఢిల్లీ విచ్చేసిన ఎన్డీఏ నాయకుడు కాబోయే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న బీసీ సంఘాల ఢిల్లీ వ్యవహారాల ఇంచార్జ్ బీసీ ఫైర్ బ్రాండ్ లీడర్ కర్రి వేణుమాధవ్ ఎంపీలు గుంటూరు పెమ్మసాని చంద్రశేఖర్ , శ్రీకాకుళం ఎంపీ శ్రీ కింజరపు రామ్మోహన్ నాయుడు,తో ఢిల్లీ కార్యక్రమాల్లో పాల్గొన్న దృశ్యాలు.

# 101 చీరల అలంకరణలో తాకాసి వీధి నూకాంబిక



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోఎన్నో సంవత్సరాల ప్రసిద్ధి చెందిన తాకాసి వీధి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో జేష్ట అమావాస్య గురువారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు సమర్పించిన 101 చీరలను అమ్మవారికి ప్రత్యేక గా అలంకరణ చేశారు, అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.తాకాశి వీధి పెద్దలు యూత్, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# మోదీ పేరు ఏకగ్రీవం - రాష్ట్రపతిని కలుసుకోనున్న ఎన్డీయే నేతలు



**న్యూఢిల్లీ:** కేంద్రంలో బీజేపీ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్డీయే కూటమి ఏకగ్రీవ నిర్ణయం తీసుకుంది. ఎన్డీయే నేతగా నరేంద్ర మోదీ పేరుకు మద్దతు ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పాటు, అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో సుమారు గంటన్నర సేపు జరిగిన ఎన్డీయే కీలక సమావేశంలో ఈ నిర్ణయిం తీసుకున్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు లేఖలను కూటమి కీలక భాగస్వాములుగా ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జేడీయూ నేత నితీష్ కుమార్ అందజేశారు.

**రాష్ట్రపతిని కలుసుకోనున్న ఎన్డీయే ప్రతినిధుల బృందం**

కాగా, ఎన్డీయే కీలక సమావేశం పూర్తికావడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకునేందుకు ఎన్డీయే ప్రతినిధి బృందం సిద్ధమవుతోంది. రాత్రి 7.30 గంటలకు రాష్ట్రపతిని కలుసుకోనున్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాల్సిందిగా రాష్ట్రపతిని ప్రతినిధి బృందం కోరనుంది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం తమకు ఉందంటూ భాగస్వామ్య పార్టీల మద్దతుతో కూడిన లేఖను అందజేయనుంది. మూడోసారి ప్రధానమంత్రిగా మోదీ ఈనెల 8న ప్రమాణస్వీకారం చేసేందుకు నిర్ణయించినట్టు పార్టీ వర్గాల సమాచారం.

**17వ లోక్‌సభ రద్దు**

లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సొంతంగా 240 సీట్లు గెలుచుకున్నప్పటికీ మెజారిటీకి దూరంగా ఉండిపోయింది. అయితే, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి 292 సీట్లు గెలుచుకోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ మార్క్ 272ను అవలీలగా దాటింది. కాగా, 18వ లోక్‌సభ ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తూ, 17వ లోక్‌సభను రద్దు చేయాల్సిందిగా కేంద్ర క్యాబినెట్ బుధవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. అనంతరం ప్రభుత్వ రాజీనామాను ప్రధాన మోదీ స్వయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేశారు. వెంటనే ఆమోదించిన రాష్ట్రపతి కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసేంత వరకూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని మోదీని కోరారు.

# పంచకర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఈ బోనంగి నాయకులు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ఈధులపాక బోనంగి గ్రామపంచాయతీ జనసేన -టీడీపీ -బీజేపి -కూటమి సభ్యులు గురువారం. అత్యధిక మెజార్టీతో గెలుపొందిన పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పరవాడ మండలం జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఈబోనంగి సర్పంచ్ బొద్దపు శ్రీనివాస్ కాసులు,మాజి ఉప సర్పంచ్ బుగిడి రామగోవిందరావు, ఉప సర్పంచ్ మేడశెట్టి వెంకటరమణ,మాజి ఉప సర్పంచ్ బొద్దపు అర్జున్ నరసింగరావు, బొండా తారక రమేష్ కుమార్, మేడశెట్టి యుగ%శీ%దర్,రాయి నీలాబాబు మరియు బొద్దపు చిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఉపరాష్ట్రపతి, ముప్పవరపు వెంకయ్యనాయుడు ను ఢిల్లీలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి ఆశీస్సులు తీసుకున్న అనకాపల్లి ఎం.పీ సీ.ఎం రమేష్
**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్)**

# వైసీపీ ఘోర ఓటమి-ఏఏజీ పొన్నవోలు రాజీనామా



వైసీపీ ఓటమితో రాష్ట్ర అదనపు అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి తన రాజీనామా లేఖను సీఎస్ జవహర్ రెడ్డికి అందించారు.

ఆయనతో పాటు రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ యర్రం రెడ్డి నాగిరెడ్డి, అదనపు పీపీ దుష్యంత్ రెడ్డి రాజీనామాలు సమర్పించారు.

ప్రస్తుతం వెకేషన్ కోర్టు నడుస్తుండటంతో ఏజీపీలు, ఏపీపీలు కొద్దిరోజుల తర్వాత రాజీనామా చేసే ఛాన్సుంది.

# విద్యుత్ అంతరాయం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలం లోని 132 కేవీ కశింకోట సబ్ స్టేషన్ పరిధిలోని 33 కేవ్ చోడవరం ఫీడర్ మెయింటనెన్స్ వర్క్స్ కారణంగా 33/11 కె.వి ఏకే పాలెం సబ్ స్టేషన్ మరియు 33/11కేవ్ వాటర్ వర్క్స్ ఈ నెల ఏడు( శుక్రవారం ) ఉదయం 8 గంటలనుండి నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వరకు తుమ్మపాల సెక్షన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున ఏపీఈ పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించ వలసినదిగా కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ ప్రకటనలో కోరారు.

# తెలంగాణ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా డ్రామా జూనియర్స్ సీజన్ 7







**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎప్పటికప్పుడు కొత్తకొత్త షోలు, సీరియల్స్తో రెట్టింపు వినోదాన్ని అందించే జీ తెలుగు ఈ వారం మరో రెండు సర్ ప్రైజ్ అందిచేందకు సిద్ధమైంది. అత్యంత ప్రేక్షకాదరణ పొందిన జీ తెలుగు డ్రామా జూనియర్స్ కొత్త సీజన్ ప్రారంభం కానుంది. విజయవంతంగా 6 సీజన్లు పూర్తిచేసుకున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్ 7వ సీజన్ ఈ ఆదివారం జూన్ 9న, సా॥ 6:00 గంటలకు ప్రతి ఆదివారం రాత్రి 9:00 గంటలకు. అంతేకాదు భావోద్వేగం నిండిన కథతో ప్రేక్షకుల హృదయాలను తాకే కథతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ మేఘసందేశం, జూన్ 10 నుంచి ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు!! ప్రసారం కానున్నది.

జీ తెలుగు పాపులర్ షో డ్రామా జూనియర్స్ సీజన్ 7ను ఈ ఆదివారం గ్రాండ్ లాంచ్ ఎపిసోడ్ తో ప్రారంభించనుంది. కొన్నేళ్లుగా అందరి హృదయాలను గెలుచుకున్న పాపులర్ కిడ్స్ రియాలిటీ షో ఏడో సీజన్ కోసం తెలుగు బుల్లితెరపైకి రీఎంట్రీ ఇస్తోంది. డ్రామా జూనియర్స్ సీజన్ 7కు కూడా సీనియర్ నటి జయప్రద జడ్జిగా కొనసాగనున్నారు. టాలీవుడ్ కమెడియన్, దర్శకుడు బలగం వేణు, అందాల నటి పూర్ణ కూడా న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి పిల్లల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించనున్నారు. ఆరు సీజన్లను విజయవంతంగా పూర్తి చేసుకున్న జీ తెలుగు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అంతటా ఉన్న దాగి ఉన్న ప్రతిభావంతులను తెరపైకి తీసుకురావడానికి సిద్ధంగా ఉంది. చిన్న పిల్లలను కళాకారులుగా ఎదగడానికి, ప్రేక్షకులను అలరించడానికి జీ తెలుగు అద్భుత అవకాశాన్ని అందిస్తోంది.

ఇక ఈ సీజన్ కి ప్రముఖ నటుడు, నిర్మాత శ్రీరామ్ వెంకట్ వ్యాఖ్యాతగా, పడమటి సంధ్యారాగం సీరియల్ అధ్య, రామలక్ష్మి మెంటర్స్ వ్యవహరిస్తున్నారు.

# కూటమి విజయంలో నాయకులు కార్యకర్తలదే ప్రముఖ పాత్ర

## తెలుగుదేశం నేత రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి ఘనవిజయం సాధించిన సందర్భంగా అనకాపల్లి మండలం, అనకాపల్లి టౌన్, కసింకోట మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ దాడి రత్నాకర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ కూటమి విజయంలో నాయకులు, కార్యకర్తలదే ప్రముఖ పాత్రని ఈ విజయం వారివల్లనే సాధ్యమైందని అన్నారు. క్షేత్రస్థాయిలో కూటమి విజయానికి కృషి చేసిన ప్రతి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలుతెలిపారు. మాజీ సర్పంచ్ సత్తిబాబు, మాజీ ఎంపిటిసి మొత్తం నాగరత్నం, మాజీ ఎంపిటిసి హనుమంత్ సత్తిబాబు, వేగి దొరబాబు, అంతే రమణ, ఎక్స్ సర్పంచ్ సిద్ధిరెడ్డి సూరి నారాయణ, బోడపాటి చినరాజరావు, ఇంటి త్రినాథ్, నంబారు రవణ, దాడి రాము, దొడ్డి రమణ, కాంద్రేగుల రవి, ఎం.ఎస్ నాయుడు, దాసరి బాబు, వేగి పాపారావు, వేగి పవన్ కుమార్, పోకివాడ లోవకృష్ణ ,పి విజయకుమార్, బోయిన రమణ, నందవరపు కుమారు, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 70 శాతానికి మించిన ఓట్లతో రాష్ట్రంలోనే ప్రథమం

## రికార్డు స్థాయిలో చరిత్ర సృష్టించిన జనసేన నేత రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసల వర్షం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో నెంబర్ వన్ నేత. పోలైన ఓట్లలో 70 శాతానికి మించి సాధించిన నాయకుడు. చరిత్ర సృష్టించిన ధీరుడు. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థిని మట్టి కరిపించిన వీరుడు.. ఇదీ.. దక్షిణ నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌పై రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న చర్చ. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో విశాఖ సౌత్ నియోజకవర్గం పోల్కెన ఓట్ల శాతంలో 70.24% తో రాష్ట్రంలో మొదటి స్థానం పొంది వంశీ రికార్డు సృష్టించారు. చరిత్రలో కనీవినీ ఎరగన రీతిలో విజయదుందుభి మోగించారు. లక్షా 39 వేల 399 ఓట్లలో 97868 ఓట్లు సాధించి 70.24% అత్యధిక శాతం ఓట్లు సాధించి వార్తల్లో నిలిచారు. నిజానికి ఆయన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా అతి తక్కువ కాలంలోనే ప్రజల మన్ననలు పొంది ఇంతటి స్థాయిలో ఓట్లు సాధించడం ఘనకీర్తిగా చెప్పుకుంటున్నారు. వంశీ తొలి నుంచీ.. తనదైన శైలిలో సేవా దృక్పథం, నిజాయితీ, ఆయనకు అందరి మనసుల్లో స్థానం కల్పించాయి.. ఈ నేపథ్యంలోనే వంశీ అంటే ఒక తిరుగులేని బ్రాండ్‌గా తక్కువ కాలంలో ప్రజల్లో గుర్తింపు పొందారు. రాజకీయ విశ్లేషకులు సైతం ఆశ్చర్యం కలిగేలా పోల్ మేనేజ్మెంట్ చేశారనే ప్రశంసలు అందుతున్నాయి.. రాబోవు ఫలితాలను రెండు నెలల ముందుగానే అంచనా వేసి.. ముందుగానే తన మెజార్టీని, అఖండ విజయాన్ని చెప్పేశారంటే ఆయన సమర్థత ఎలాంటిదో ఊహించుకోవచ్చు.. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఒకటే మాట వంశీకృష్ణ అంచనాలకు మించి విజయాన్ని సొంతం చేసుకోవడం తోపాటు ప్రజాభిమాన నేతగా చరిత్రలో నిలిచారని కొనియాడుతున్నారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ రాజకీయాలకన్నా ప్రజాభిమానమే శ్రేయస్కరంగా నిరంతరం ప్రజల్లో నిలిచి, వారితో మమేకమై గెలుపు ఓటమిల కన్నా సేవా దృక్పథానికి ప్రాధాన్యమివ్వడం వంశీ గొప్పతనంగా చెప్పుకుంటున్నారు. రాష్ట్ర చరిత్రలో నిలిచి.. ప్రజలందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.

# భూగోళం మీద సమస్త జీవరాశినీ కాపాడవలసిన బాధ్యత మానవాళిదే



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భూగోళం మీద సమస్త జీవరాశినీ కాపాడవలసిన బాధ్యత మానవాళిదే అని వనమాలి గార్డనర్స్ క్లబ్ చీఫ్ అడ్మిన్ అరవల అరుణ అన్నారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం మురళీ నగర్ లోని సుదర్శన్ పార్క్ లో ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవ ప్రచారం "మన భూమి" అనే అంశం తో నిర్వహించడం జరిగుతుందని వివరించారు. ఈ సందర్భంగా మన భూమిని మనమే కాపాడుకోవాలి అనె ఆలోచనతో వనమాలి గార్డనర్స్ క్లబ్ ఏర్పాటు చేశామన్నారు. ఈ సంవత్సరం పర్యావరణ పరిరక్షణ దినోత్సవం నేపథ్యం (థీమ్)- భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే శక్తిపై దృష్టి సారిస్తుందని ఐక్యరాజ్యసమితి పేర్కొందన్నారు. దీనిని దృష్టిలోనికి తీసుకుని ప్రతి ఒక్కరూ ప్రకృతి ఆధారిత పంటలు పండించే విధానం మీద శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతుంది అన్నారు

అడ్మిన్ మళ్ళ సరిత మాట్లాడుతూ ఈ ఏడాది నినాదం "మా భూమి. మన భవిష్యత్తు. మేము, మా తరం భూమి పునరుద్ధరణ." అని వివరించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం అనేది పర్యావరణ పరిరక్షణ కోసం ప్రపంచ వ్యాప్త అవగాహన కలిగించడానికి 1973 నుండి నిర్వహించడం జరుగుతుంది అని వివరించారు. తమ సంస్థ విశాఖపట్నం లో ఇళ్ల పైక పువ్వులు మీద విస్తృతంగా కూరగాయలు, ఆకుకూరలు ప్రకృతి ఆధారిత పంటలు పండిస్తున్నామన్నారు. ఈ విధంగా పంటలు సంఖ్య గణనీయంగా పెంచేందుకు కృషి చెయ్యడానికి తాము కృషి చేస్తామని చెప్పారు.

గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించబడుతున్న పర్యావరణ పరిరక్షణ దినోత్సవం ఐక్యరాజ్యసమితి సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాల (సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్) యొక్క పర్యావరణ కోణాల మీద పురోగతిని ప్రోత్సహించడానికి ఒక ముఖ్యమైన వేదికగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యుఎన్ఇపి) నేతృత్వంలో, ప్రతి సంవత్సరం 150 దేశాలు పాల్గొంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రధాన సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు, సమూహాలు, ప్రభుత్వాలు, ప్రముఖులు పర్యావరణ పరిరక్షణ అంశాల కోసం "ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం" నిర్వహిస్తున్నారు అని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఏక్షన్ ఎయిడ్ ఫెలోషిప్ ప్రతినిధి కృష్ణకుమారి, సుదర్శన్ పార్క్ ప్రతినిధులు ఎం ఆర్ కె రంగారావు సి శ్రీనివాస్ రావు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధి ఆళ్ళపాటి శ్రీనివాసరావు, మినియేచర్స్ స్పెషలిస్ట్ రమాదేవి, మురళీ నగర్ లోని వివిధ వాకర్స్ క్లబ్ లో ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, వనమాలి గార్డనర్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ అందజేసిన పిచ్చుకల గూళ్ళ పంపిణీ చేశారు, 20 రకాల మొక్కలు పార్కులోనూ, పార్క్ బయటా నాటారు, గార్డెనర్స్ తీసుకుని వచ్చిన మొక్కలు, విత్తనాలు ఉచితంగా పంపిణీ చేశారు.

# ఉత్తరాంధ్ర అసైన్డ్ భూములపై సీనియర్ సిట్టింగ్ జడ్జి చే విచారణ జరిపించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ జిల్లా ఆనందపురం, భీమిలి, విజయనగరం జిల్లా భోగాపురం, ఉత్తరాంధ్ర జిల్లాల్లో అన్యాక్రాంతమైన వేలాది ఎకరాల అసైన్డ్ భూములపై హైకోర్టు సీనియర్ సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.లోకనాథం డిమాండ్ చేసారు.

సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడుతో కలిసి సిఐటియు విశాఖ జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్ లో లోకనాథం మాట్లాడుతూ ఈ భూములు అన్యాక్రాంతంపై గత టిడిపి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. దీనికి 3200 ఫిర్యాదులు అందాయి. తరువాత అధికారం చేపట్టిన వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. దీనికి 4300 ఫిర్యాదులు అందాయి. ప్రభుత్వాలు మారాయి. సిట్‌లు ఏర్పాటు చేసారు. సమగ్ర రిపోర్టులు ప్రకటించలేదు. దళితులకు దక్కాల్సిన వేలాది ఎకరాల భూములు మాత్రం సంపన్నులకు అన్యాక్రాంతమయ్యాయి. వీటిలో గత ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు రాజకీయ అగ్రనేతల పాత్ర వుందని ఆరోపణలువచ్చాయి. బడుగు బలహీన వర్గాలు అన్యాయానికి గురవుతున్నారు. వైసిపి ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబరు 596 అసైన్డ్ భూములు స్వాధీనం చేసుకున్న అక్రమార్కులను రక్షించేదిగానే వుంది. నేడు రాష్ట్రంలో అధికారం చేపడుతున్న టిడిపి ప్రభుత్వం ఈ భూములపై సీనియర్ సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని, జివో నెంబరు 596 రద్దు చేయాలని డిమాండ్ చేసారు.

రాష్ట్రంతోపాటు విశాఖ ప్రజానీకం టిడిపికి అధికారం ఇచ్చారని, గాజువాక ఎమ్మెల్యే, విశాఖ ఎంపి అభ్యర్థులకు అత్యధిక మెజారిటీలు అందించారని, ప్రజల అభీష్టానికి అనుగుణంగా స్టీల్‌ప్లాంటు అమ్మకం ఆపించాలని, స్వంత గనులు, వర్కింగ్ కేపిటల్, నిర్వాశితులకు ఉద్యోగాలు,ఖాళీగా ఉన్న 5వేల పోస్టులు భర్తీ సాధించాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వం భూములు కేటాయించనందువల్లే రైల్వేజోన్ నిర్మాణం సాధ్యపడలేదని కేంద్ర బిజెపి ప్రభుత్వం నాటకం ఆడిరదని, నేడు టిడిపి ఎన్‌డిఎ భాగస్వాములుగా వున్నందున బిజెపి నాటకానికి తెరదించి రైల్వేజోన్ నిర్మాణం, రాష్ట్రానికి ప్రత్యేకహోదా, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ, విభజన హామీలు అమలు సాధించాలని కె.లోకనాథం కోరారు.

సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ ఈ సార్వత్రిక ఎన్నికల్లో సిపిఎం గాజువాక సిపిఐ విశాఖ వెస్ట్ ఇతర అసెంబ్లీ నియోజకవర్గాలు, విశాఖ పార్లమెంటుకు కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేశారు. ఇండియా కూటమి అభ్యర్థులు విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు, సహకరించిన శ్రేయోభిలాషులకు, అభిమానులకు ధన్యవాదాలు తెలియచేసారు. ఈ ఎన్నికల్లో వైసిపి, టిడిపి పార్టీలు కోట్లాది రూపాయాలు డబ్బును విచ్చలవిడిగా పంచాయి. కులంతో పాటు అన్ని రకాల తాయిలాలు ప్రయోగించారు. ప్రజల ఆలోచనలను సమస్యల నుండి దూరం చేసారు. ఇన్ని అవరోధాలు మధ్య కూడా వేలాది మంది ప్రజలు సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు వేసి తమ నిజాయితీని, నిబద్ధతను చాటారు. వీరందరికీ హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలియచేసారు. ప్రజల,కార్మికుల పక్షాన విశాఖ అభివృద్ధికి సిపిఎం తన కృషిని కొనసాగిస్తుందని తెలియచేసారు.

విశాఖ జిల్లాలో విజయం సాధించిన తెలుగుదేశం విశాఖ పార్లమెంట్ సభ్యునికి, తెలుగుదేశం, జనసేన శాసన సభ్యులకు సిపిఎం విశాఖ జిల్లా కమిటీ తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

# ప్రజలు తనను మోసం చేశారని జగన్ అనడం అన్యాయం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రపంచ చరిత్రలో నియంతలకు, అహంభావం, దుహంకారంతో వ్యవహరించిన వ్యక్తులకు పట్టిన గతే జగన్మోహన్ రెడ్డికి ప్రజలు రుచి చూపించారని ఒక్క అవకాశం ఇచ్చినందుకు రాష్ట్రాన్ని నాశనం చేశారని, అన్ని వర్గాల ప్రజలపై పన్నుల భారం వేసారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు విమర్శించారు. గురువారం టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు .2019 ఎన్నికల్లో మూడు లక్షల ఓట్లు మెజారిటీతో 151 సీట్లు గెలిచామని గొప్పలుచెప్పిన వైసిపి నాయకులకు 53 లక్షల మెజారిటీతో కూటమికి 164 సీట్లతో పట్టం కట్టారని వెంకటరావు అన్నారు. ఎన్నికల్లో ఇంత ఘోరంగా ఎందుకు ఓడిపోయానని పశ్చాత్తాప పడవలసిన జగన్ ప్రజలు తనని మోసం చేశారని మాట్లాడడం కంటే సిగ్గుమాలిన చర్య మరొకటి లేదని, జగన్ చెప్పినట్టేఏపీ ఫలితాలు చూసిదేశం ఆశ్చర్యపోయిందని వెంకటరావు అన్నారు. అవ్వ తాతలకు, అమ్మలకు, అక్క చెల్లెలు డబ్బులు వేసిన నన్ను మోసం చేశారని అనడం దానిని వైకాపా సామాజిక విభాగం ప్రచారం చేయడం హేయమైన చర్యని వెంకటరావు మండిపడ్డారు. అరాచకం, నిరంకుశం, నియంత్రత్వ పాలనను కూకటి వేళ్ళతో పెకిలించారని వెంకటరావు అన్నారు. ఐదు సంవత్సరాలలో జగన్ రెడ్డి సాధించినది ఏమిటి ప్రత్యేక హోదా తెచ్చారా? సిపిఎస్ రద్దు చేశారా మెగా డీఎస్సీ ప్రకటించారా ఏటా జనవరి ఒకటో తేదీన జాబ్ క్యాలెండర్ విడుదల చేశారా అసలు ప్రజలు జగన్ రెడ్డికి ఎందుకు ఓటేయాలి అని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ ప్రశ్నించారు. మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలపై హత్యలు, అత్యాచారాలు, అరాచకాలు జరుగుచున్న ఏనాడూ సమీక్షలు గాని, నోరు కూడా మెదకపోవడం ఆయన అహంకారానికి నిదర్శనమని జిల్లా కార్యదర్శి మల్ల గణేష్ అన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచేసారని, మూడుముక్కలాటతో అమరావతి పతనానికి కారణమయ్యారని, పేదలకు దక్కవలసిన138 పథకాలను రద్దు చేశారని, అన్నా క్యాంటీన్ మూసివేసి పేదలు పొట్ట కొట్టారని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చి పేదల భూములు కొట్టేయాలని జగన్ చూశారని ఈ పాపాలన్నీ భరించలేక ప్రజలు నిబద్ధత కలిగిన కూటమి అభ్యర్థులకు పట్టం కట్టారని వెంకటరావు అన్నారు. విలేకరుల సమావేశంలో బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి విల్లూరి రమణబాబు పాత 25 వ వార్డు కార్యదర్శి కొణతాల బాల తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు, సిబ్బందికి ఐటిడిఎ పిఓ అభినందనలు



పాడేరు, (విశాఖ సమాచారమ్): 2024సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో అధికారులు, సిబ్బంది అవిశ్రాంతంగా పనిచేశారని అప్పగించిన బాధ్యతల్ని అత్యంత అంకితభావంతో నిర్వర్తించారని అరకు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీఓ వి.అభిషేక్ పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించారని, ఎన్నికల విధులను విజయవంతంగా నిర్వహించారని ప్రశంసించారు. పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ విజయవంతం చేశారని అన్నారు.ఈ మేరకు పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేశారు.

నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి ఫలితాల వెల్లడి వరకు ఎన్నో రకాల ప్రక్రియల్లో అధికారులు, సిబ్బంది భాగస్వామ్యం అయ్యారని, అవిశ్రాంత పని చేశారని పేర్కొన్నారు. జూన్ 04వ తేదీన ఓట్లు లెక్కింపు ప్రక్రియలో ఉదయం నుంచే అందరూ తమ విధులను అంకితభావంతో నిర్వర్తించి నిర్ణీత సమయానికి ఫలితాలను వెల్లడించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. అరకు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ఏఆర్వోలు, వారి పరిధిలోని సిబ్బంది మంచి పనితీరు కనబరిచారని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను, ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించారని కితాబిచ్చారు. నివేదికల తయారీలో కింది స్థాయి సిబ్బంది కూడా ఉత్సాహంగా పని చేశారని, అలాగే ఫలితాల వెల్లడి రోజున మీడియా సెంటర్ ద్వారా సంబంధిత అధికారులు, సిబ్బంది విస్తృత సేవలందించారని.. మీడియాకు అవసరమైన సమాచారం, రిపోర్టులు నిర్ణీత సమయంలో అందజేశారని పేర్కొన్నారు.

ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించడంలో మీడియా కూడా కీలక పాత్ర పోషించిందని ఈ ప్రకటన ద్వారా మీడియా ప్రతినిధులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రతువుకు అన్ని విధాలుగా సహకరించిన రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు, వెనకుండి నడిపించిన ఎన్నికల పరిశీలకులకు, ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందజేసిన ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వర రావు,అరకు వ్యాలీ తహసీల్దార్లు సుధాకర్, సోమేశ్వరరావు

నియోజక వర్గంలో తహసీల్దార్లలకు, కృతజ్ఞతలు తెలిపారు. ఓటర్లు అత్యంత ఉత్సాహం ప్రదర్శించి తమ ఓటు హక్కును వినియోగించుకొని వారి బాధ్యతను నిర్వర్తించారని గుర్తు చేశారు.

# అయోధ్య ప్రజలు కట్టప్పలు.. అప్పుడు రాముడికి.. ఇప్పుడు మోదీకి ద్రోహం!




రాముడి జన్మస్థలం అయోధ్య ఉన్న ఫైజాబాద్ లోక్‌సభ స్థానంలో బీజేపీకీ ఓటర్లు షాకిచ్చిన విషయం తెలిసిందే. ఇది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. సిట్టింగ్ ఎంపీ లల్లూ సింగ్‌పై సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి అవధేశ్ ప్రసాద్ విజయం సాధించారు. దీనిపై 'రామాయణ్' సీరియల్‌లోని లక్ష్మణ పాత్రధారి సునీల్ లాహ్రీ స్పందిస్తూ.. తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ వీడియో సందేశం విడుదల చేశారు. బీజేపీ అభ్యర్థిని ఓడించిన అయోధ్య వాసులపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో రాముడికి ద్రోహం చేశారని, ఇప్పుడు అదే పరిస్థితి కనిపిస్తోందని ఆయన మండిపడ్డారు.

'ఈ ఎన్నికల ఫలితాలు తీవ్ర నిరాశకు గురిచేశాయి.. నాడు అరణ్యవాసం నుంచి అయోధ్యకు తిరిగొచ్చిన తర్వాత సీతాదేవిని అక్కడ ప్రజలుశంకించిన విషయాన్ని మనం మర్చిపోయాం.. ప్రస్తుతం మళ్లీ అలాంటి పరిస్థితులే గోచరిస్తున్నాయి. స్వయంగా ఆ భగవంతుడే ప్రత్యక్షమైనా వారు ఆయనను కూడా తిరస్కరిస్తారు. అయోధ్య ఎప్పుడూ నిజమైన రాజుకు ద్రోహం చేస్తూనే ఉంది.. ఆనాడు సీతామాతను వదల్లేదు. అలాంటిది. ఇప్పుడు శ్రీరాముడ్ని టెంట్ నుంచి భవ్యమందిరంలోకి తీసుకొచ్చిన వారిని మోసం చేయకుండా ఎలా ఉంటారు? ఈ దేశం మిమ్మల్ని ఎప్పటికీ క్షమించదు' అంటూ బాహుబలిని వెన్నుపోటు పొడుస్తున్న కట్టప్ప పోస్టర్‌ను షేర్ చేయడం గమనార్హం.

ఇక, ఈ ఎన్నికల్లో పోటీచేసిన నటులు కంగనా రనౌత్, అరుణ్ గోవిల్ గెలుపొందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. టీవీ సీరియల్ 'రామాయణం'లో రాముడు పాత్రధారి అరుణ్ గోవిల్ 'టీవీ రాముడి'గా గుర్తింపు పొందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఎన్నికల్లో ఆయన యూపీలోని మీరట్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. అలాగే,, బాలీవుడ్ నటి కంగనా రనౌత్ హిమాచల్ ప్రదేశ్‌లోని మండి స్థానం నుంచి.. ఆ రాష్ట్ర మాజీ సీఎం వీరభద్ర సింగ్ కుమారుడు, కాంగ్రెస్ అభ్యర్థి విక్రమాదిత్యను ఓడించారు.

Sugar Free
Fitearly
నడివయస్కులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन
फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రొటీన్, వే ప్రొటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం




ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ®
HEALTH AND HAPPINESS
Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

# తనయుడు అకీరాను మోదీకి పరిచయం చేసిన పవన్ కళ్యాణ్



**న్యూఢిల్లీ:** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి (టీడీపీ-బీజేపీ-జనసేన) ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఏపీలో అత్యధిక అసెంబ్లీ స్థానాలతోపాటు ఎంపీ సీట్లను కూడా ఈ కూటమి కైవసం చేసుకుంది. ఇక, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీ పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ విజయం సాధించింది.

ఈ నేపథ్యంలో ఎన్డీఏ సమావేశంలో పాల్గొనేందుకు పవన్ కళ్యాణ్ తన సతీమణి అన్నా లెజినోవా, కొడుకు అకిరా నందన్‌తో కలిసి ఢిల్లీ వెళ్లారు. ఈ క్రమంలోనే కొడుకు అకిరా నందన్‌ను ప్రధాని నరేంద్ర మోడీకిపవన్ కళ్యాణ్ పరిచయం చేశారు. పవన్ తోపాటు సతీమణి అన్నా లెజినోవా కూడా ఉన్నారు.

కాగా, ఈ సందర్భంగా అకిరా నందన్ భుజంపై చేయి వేసి నరేంద్ర మోడీ మాట్లాడుతున్న ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ ఫొటోలను చూసిన పవన్, జనసేన అభిమానులు ఖుషీ అవుతున్నారు. వారసుడు అంటూ కామెంట్ చేస్తున్నారు. టాలీవుడ్ ఎంట్రీకి కూడా సిద్ధమవుతున్నారంటూ వ్యాఖ్యానిస్తున్నారు.

మరోవైపు, ఏపీలో ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం పవన్ కళ్యాణ్ వద్దకు వెళ్లిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు పవన్ కళ్యాన్, లెజినోవా దంపతలు స్వాగతం పలికారు. ఆయనకు పుష్పగుచ్ఛం, శాలువా కప్పి సత్కరించారు. ఆ తర్వాత అక్కడే ఉన్న అకిరా నందన్ చంద్రబాబు నాయుడుకి పాదాభివందనం చేశారు. దీంతో చంద్రబాబు.. అకిరాకు ఆశీస్సులు అందజేశారు.

మరోవైపు, ఏపీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు చంద్రబాబు, పవన్, బీజేపీ నేతలు సిద్ధమయ్యారు. కేంద్రంలోనూ చంద్రబాబు, పవన్ కీలకంగా మారారు. జూన్ 8 లేదా 9న ప్రధానిగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారం చేయనున్న క్రమంలో ఏపీ ఎంపీలంతా ఢిల్లీకి వెళ్లనున్నారు. ఆ తర్వాత జూన్ 12న ఏపీ సీఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సమాచారం.

# ఎన్టీఆర్ జిల్లా పేరు మార్చే దమ్ముందా..?




ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఏపీ ప్రజలు కూటమి నేతలకు పట్టం కట్టారు. అధికార వైసీపీ కేవలం 11 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. వైసీపీ కీలక నేతలు, మంత్రులు ఈ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోవడం జరిగింది. ఇక అధికారంలోకి వచ్చిన టీడీపీ గతంలో వైసీపీ తీసుకున్న నిర్ణయాలు మార్చాలని నిర్ణయించుకుంది. దీనిలో భాగంగానే ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీగా వైసీపీ ప్రభుత్వం మార్చించి. ఇక ఇదే సమయంలో వైజాగ్‌లో అబ్దుల్ కలాం వ్యూ పాయింట్‌కు ఉన్న పేరును సైతం మార్చడం జరిగింది.

ఈ రెండింటికి కూడా దివంగత నేత వైఎస్ఆర్ పేరును పెట్టారు. అప్పట్లోనే ఈ రెండు పేర్లు మార్చడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. ఇప్పుడు వైసీపీ ఓడిపోవడం.. కూటమి అధికారంలోకి రావడంతో తిరిగి వాటి పేర్లను యథాస్థితిలో పెట్టాలని టీడీపీ నేతలు భావిస్తున్నారు. అయితే టీడీపీ విజయం సాధించగానే టీడీపీ నేతలు విజయవాడలో ఉన్న వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును తొలగించి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుగా మార్చిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ఇక వైజాగ్‌లో అబ్దుల్ కలాం వ్యూ పాయింట్‌కు తిరిగి ఆ పేరునే కొనసాగించాలనే నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ రెండు పేర్లను మార్చడంపై వైసీపీ రియాక్ట్ అయింది. ఆ పార్టీ నేత , మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ దీనిపై మాట్లాడుతూ..తాము పెట్టిన పేర్లను తొలగించిన టీడీపీ నేతలకు దమ్ముంటే ఎన్టీఆర్ జిల్లా పేరును కూడా మార్చాలంటూ సవాల్ విసిరారు. ఉమ్మడి కృష్ణాజిల్లాను రెండుగా విభజించి ఒకదానికి ఎన్టీఆర్ జిల్లాగా నామకరణం చేశారు. ఇప్పుడు దమ్ముంటే ఆ పేరును మార్చాలని వైసీపీ నేతలు సవాల్ విసురుతున్నారు.

# ఎన్నికల ఫలితాలపై అగ్నిపథ్ ప్రభావం

న్యూఢిల్లీ, జూన్ 06: భారత సైన్యంలో చేరేందుకు మోదీ ప్రభుత్వం తీసుకు వచ్చిన అగ్నిపథ్ నియామక పథకంపై సమీక్ష నిర్వాహించాలని జేడీయూ నేత కేసీ త్యాగి స్పష్టం చేశారు. ఈ అగ్నిపథ్ నియామక పథకంపై దేశవ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తమవుతుందని ఆయన పేర్కొన్నారు. తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఈ అగ్నిపథ్ పథకం ఎన్డీయేపై తీవ్ర ప్రభావం చూపిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ అగ్నిపథ్ పథకంపై సమీక్ష చేయాల్సిన అవసరం తప్పక ఉందన్నారు.

భారత సైన్యంలో ప్రవేశించదలచుకున్న వారు.. తొలి నాలుగేళ్లు పని చేసేలా ఒప్పందం చేయాల్సి ఉంటుంది. నాలుగేళ్ల అనంతరం వారిలో 25 శాతాన్ని సైన్యంలో కొనసాగిస్తారు. మిగిలిన వారిని వెనక్కి పంపించేస్తారు. అలా అగ్నిపథ్ పథకాన్ని మోదీ ప్రభుత్వం రూపొందించింది. అయితే దీనిని అమలు చేయడంపై దేశవ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఇక మోదీ ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ పథకంపై బిహార్, ఉత్తరప్రదేశ్‌లో భారీగా



నిరసనలు, ఆందోళనలు జరిగాయి.

2022లో మోదీ ప్రభుత్వాన్ని ఈ పథకాన్ని తీసుకు వచ్చిన విషయం విధితమే. ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేసేందుకు ముహూర్తం ఖరారు అయింది. అయితే ఎన్డీయే ప్రభుత్వంలో మంత్రిపదవుల అంశంపై బీజేపీతో జేడీయూ చర్చిస్తుంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షమైన జేడీ (యూ) అధినేత నితిష్ కుమార్‌తో కలిసి కేసీ త్యాగి బుధవారం న్యూఢిల్లీ వచ్చిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో త్యాగి ఈ వ్యాఖ్యలు చేశారు.

# ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్న మోదీకి నాలుగు ప్రశ్నలు



**న్యూఢిల్లీ:** ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టనున్నారు. అందుకు ముహూర్తం ఖరారైంది. దీంతో ముచ్చటగా మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం కేంద్రంలో కొలువు తీరనుంది. అలాంటి వేళ.. ప్రధాని మోదీకి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జై రాం రమేశ్ నాలుగు ప్రశ్నలు సంధించారు. ఆంధ్రప్రదేశ్, బిహార్ రాష్ట్రాలకు ప్రత్యేక హెూదా ఇవ్వాలని ప్రధాని మోదీని ఆయన డిమాండ్ చేశారు. ఈ రెండు రాష్ట్రాలకు ప్రత్యేక హెూదా ఇస్తామని గతంలో మీరు హామీ ఇచ్చారనే విషయాన్ని ఈ సందర్భంగా మోదీకి ఆయనకు గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే ఈ హామీలను నెరవేర్చాలని ప్రధాని మోదీకి జైరాం రమేశ్ సూచించారు.

2014, ఏప్రిల్ 30న ఎన్నికల ప్రచారంలో భాగంగా పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతిలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇస్తానని.. దీంతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయని మోదీ హామీ ఇచ్చిన విషయాన్ని జై రాం రమేశ్ గుర్తు చేశారు. కానీ ఈ పదేళ్లలో ఆ హామీ నెరవేర్చ దిశగా అడుగులు వేయలేదన్నారు. గతంలో ఇచ్చిన ఈ హామీని ఇప్పుడైనా మీరు నెరవేర్చాలంటూ మోదీని కోరారు.

అలాగే విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను ప్రధాని మోదీ ప్రైవేట్‌పరం చేస్తున్నారని మండిపడ్డారు. అయితే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ప్రతిపక్షాలు సైతం వ్యతిరేకిస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆలోచన వెనక్కి తీసుకోవాలన్నారు. 2014 నాటి ఎన్నికల హామీలు.. అంటే ఏపీ, బిహార్ రాష్ట్రాలకు ప్రత్యేక హెూదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక బిహార్‌లో కులాల సర్వే జరిగిందన్నారు. ఈ తరహా సర్వే దేశవ్యాప్తంగా చేయించగలరని మీరు హామీ ఇవ్వగలరా? అంటూ ప్రధాని మోదీని జైరాం రమేశ్ సూటిగా ప్రశ్నించారు.

# ఏయూని కాపాడి ప్రజాస్వామ్య హక్కులను పునరుద్ధరిస్తాం.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ బాబు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ లో గత ఐదు సంవత్సరాలుగా వైసిపి అరాచక పాలన నుండి ప్రజలు విసిగిపోయి 2024 ఎన్నికలలో ఓటు అనే ఆయుధం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు వైసిపి పార్టీని బంగాళాఖాతంలో కలిపారని, జన సునామీకి వైసిపి కుదేలై కూటమి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న తరుణంలో ప్రజా ప్రభుత్వానికి ఆహ్వానం పలుకుతూ విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ వేదికగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు సమర్పించి భారీ కేక్ ను కట్ చేసి , స్వీట్లు పంచి ఆంధ్ర యూనివర్సిటీ కమ్యూనిటీ తరపున శు భాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఏయూ మాజీ ప్రొఫెసర్ ఆచార్య కే జాన్ మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీలో విసి ప్రసాద్ రెడ్డి అవినీతి అవకతవకలతో యూనివర్సిటీని భ్రష్టు పట్టించారని, నిబంధనలకు వ్యతిరేకంగా జేమ్స్ స్టీఫెన్ను రిజిస్ట్రార్ గా నియమించారని, పదవి విరమణ చేసిన ఆచార్యులను ప్రిన్సిపాల్స్ గా నియమించడంతోపాటు అక్రమ నియమాకాలను, పీహెచ్డీ సీట్ల అమ్మకాలను భారీ స్థాయిలో చేపట్టారని, యూనివర్సిటీని రాజకీయాలకు వేదికగా చేశారని కొత్తగా ఏర్పాటు చేయబోయే ప్రజా ప్రభుత్వం ప్రసాద్ రెడ్డి ని తక్షణమే తొలగించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ బాబు మాట్లాడుతూ వైసిపి గత ఐదు సంవత్సరాల పరిపాలనలో ఆంధ్ర యూనివర్సిటీలో వీసీ ప్రసాద్ రెడ్డి విద్యార్థులకు పరిశోధకులకు టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందికి అందుబాటులో లేకుండా మూడంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేసుకొని కేవలం రాజకీయ నాయకుల్నే తనని కలుస్తానికి అనుమతి ఇచ్చి వైసీపీ కార్యాలయంగా చేసి విశ్వవిద్యాలయాన్ని భ్రష్టు పట్టించారని భవిష్యత్తులో విశ్వవిద్యాలయాలను ప్రజాస్వామ్యాన్ని విద్యార్థుల భవిష్యత్తును పరిరక్షించే ఉన్నతమైన సంస్థలుగా తీర్చిదిద్దుతామని కొత్తగా ఏర్పాటు కాబడే ప్రజా ప్రభుత్వంలో విద్యార్థులకు మరియు వీసీకి మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి బాధ్యత యుతంగా విద్యార్థులకు అందు బాటులో ఉండే విధంగా విద్యా వ్యవస్థను మెరుగు పరుస్తామని, త్వరలో మూడంచెల భద్రతను తొల గించి గడీలను బద్దలు కొట్టి విద్యార్థుల పట్ల బాధ్యతగా అధికారులు ఉండేలా చేస్తామని, గత ఐదేళ్ల అరాచక పాలనలో బాధపడ్డ ప్రతి వ్యక్తికి ప్రతి కార్యకర్తకు తోడుగా ఉంటామని ప్రజా స్వామ్య హక్కులను పరిరక్షిస్తామని విశ్వవిద్యాలయాలను ఉన్నత విద్యా సంస్థ లుగా అభివృద్ధి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని తెలియజేశారు. ఏయూవీసీ ప్రసాద్ రెడ్డి అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి ప్రసాద్ రెడ్డి అరెస్టుకు రంగం సిద్ధం చేస్తామని తెలియజేశారు. రాజకీయ నాయకుల పుట్టినరోజు వేడుకలు , ప్రభుత్వ అధికారిగా ఉండి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం వంటి చర్యలతో ఏయూ ప్రతిష్టను దిగజార్చారని, ఇకనుండి ఏయూలో విద్యార్థులు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని ఆస్వాదించేందుకు ప్రణాళికలను రూపొందిస్తామని చంద్రబాబు నాయుడు గారు సారధ్యంలో విశ్వవిద్యాలయాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. గాజువాక శాసనసభ్యులు శ్రీ పళ్ళ శ్రీనివాస్ గారి సతీమణి కుట్రపూరిత సస్పెన్షన్ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆచార్య కోటి జాన్ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్, ఆంధ్ర యూనివర్సిటీ నుండి ఆచార్య పి అర్జున్, ఆచార్య జర్రా అప్పారావు, డాక్టర్ జికేడి ప్రసాద్, డాక్టర్ కిరణ్ ప్రసాద్, ఆవాల రమేష్, డాక్టర్ సుంకర రమణమూర్తి, గెజిటెడ్ అధికారుల సంఘం ప్రతినిధి జగన్నాథ నాయుడు, డాక్టర్ బి.అర్జునుడు, డాక్టర్ రాము, డాక్టర్ మండే సురేష్, డాక్టర్ తాళ్లూరి రమేష్, డాక్టర్ దొరబాబు, నిరుద్యోగ జేఏసీ అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్, డాక్టర్ మల్లు శ్రీను జాన్సన్,దేవా, రాజేష్, త్రినాధ్ నాయుడు , మంగరాజు తదితరులు నాన్ టీచింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.


## మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

**ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718**

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

**24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.**

**వివరములకు సంప్రదించండి.**

**9393949345, 8247526179**

# 13నుంచి తిరిగి పాఠశాలలు ప్రారంభం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు భారీ మెజార్టీతో అధికారం కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఏపీలో ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఆయన జూన్ 12వ తేదీన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే మరోవైపు వేసవి సెలవుల అనంతరం రాష్ట్రంలోని పాఠశాలలు అదే రోజు పునఃప్రారంభంకానున్నాయి.

ఈ నేపథ్యంలో పాఠశాలలను ఈనెల 12కు బదులు 13న తెరవాలని టీడీపీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌కు వినతి పత్రం అందజేశారు. పాఠశాలల పునః ప్రారంభ తేదీని వాయిదా వేయాలని టీడీపీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ అందులో కోరారు. ఈ నెల 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తుండడంతో వాయిదా వేయాలని వినతి చేశారు. దీంతో ఏపీలో స్కూల్స్ రీ ఓపన్ తేదీ వాయిదాపడే అవకాశం ఉంది.

కాగా రాష్ట్రంలోని పాఠశాలలకు ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు దాదాపు 50 రోజుల పాటు విద్యాశాఖ వేసవి సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. సెలవుల అనంతరం 2024-25 విద్యా సంవత్సరానికి గానూ జూన్ 12 నుంచి స్కూళ్లు తిరిగి తెరచుకోనున్నాయి. తాజా పరిణామంతో ఒకరోజు తర్వాత అంటే జూన్ 13న స్కూళ్లు తిరిగి తెరచుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. మరోవైపు తెలంగాణలోనూ ఏప్రిల్ 24 నుంచి ప్రారంభమైన వేసవి సెలవులు జూన్ 11తో ముగియనున్నాయి. జూన్ 12న బడులు తిరిగి ప్రారంభం అవుతాయి.

# జోసా కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల.. జూన్ 10 నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభం



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ఐటీలు, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నడిచే ఇతర సాంకేతిక విద్యాసంస్థల్లో బీటెక్ కోర్సులో ప్రవేశాలకు నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాలు త్వరలో విడుదలవనున్నాయి. ఇందులో ర్యాంకు సాధించిన వారికి జోసా కౌన్సెలింగ్ ద్వారా సీట్లను కేటాయిస్తారు. ఇందుకు సంబంధించి జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ (జోసా) కౌన్సెలింగ్ షెడ్యూల్ గురువారం (జూన్ 6) విడుదలైంది. జోసా కౌన్సెలింగ్ మొత్తం 44 రోజుల పాటు కొనసాగనుంది.

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు జూన్ 9వ తేదీన విడుదలవుతాయి. ఆ మరుసటి రోజు అంటే జూన్ 10 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఆ రోజు రుసుం చెల్లించాల్సి ఉంటుంది. జూన్ 17వ తేదీ వరకు అర్హత సాధించిన విద్యార్థులకు రెండు సార్లు నమూనా కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. వీటిద్వారా విద్యార్థులు తమ ర్యాంకుకు ఎక్కడ సీటు లభిస్తుందో తెలుసుకోవచ్చన్నమాట. జోసా కౌన్సెలింగ్ మొత్తం 5 విడతల్లో నిర్వహించనున్నట్లు కేంద్ర విద్యాశాఖ వెల్లడించింది. జులై 23వ తేదీతో ఐదో విడత సీట్ల కేటాయింపు పూర్తవుతుంది. జోసా కౌన్సెలింగ్‌లో ఈసారి మొత్తం 121 విద్యాసంస్థలు పాల్గొననున్నాయి. జోసా చివర విడత సీట్ల కేటాయింపు జులై 17వ తేదీతో ముగుస్తుంది. ఆ తర్వాత మిగిలిపోయిన సీట్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ జరుపుతారు. ఈ ప్రక్రియ జులై 26వ తేదీతో ముగుస్తుంది.

**జోసా కౌన్సెలింగ్ 2024 షెడ్యూల్ ఇదే..**

జూన్ 18- తొలి విడత కౌన్సెలింగ్ కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్ల నమోదు
జూన్ 20 - సీట్ల కేటాయింపు
జూన్ 27 - రెండో విడత సీట్ల కేటాయింపు
జులై 4 - మూడో విడత సీట్ల కేటాయింపు
జులై 10 - నాలుగో విడత సీట్ల కేటాయింపు
జులై 17 - ఐదో విడత సీట్ల కేటాయింపు.

# కొత్త ప్రభుత్వానికి హోదా డిమాండ్ చేసేందుకు ఇదే సమయం

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ మార్పుపై సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ గురువారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో ఎన్డీయే కూటమి ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి లక్ష కోట్లకు పైగా బడ్జెట్ కావాలన్నారు. అన్ని హామీలు నెరవేరాలంటే ప్రత్యేక హోదానే మార్గమని సూచించారు. కేంద్రంలో బీజేపీకి పూర్తి మెజార్టీ ఉన్నందున హోదాను డిమాండ్ చేయలేకపోతున్నామని గతంలో జగన్ పలుమార్లు చెప్పారని... కానీ ఇప్పుడు కొత్త ప్రభుత్వానికి డిమాండ్ చేసే అవకాశం వచ్చిందన్నారు.

గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేంద్రంలో ప్రస్తుతం బీజేపీకి 240 సీట్లు మాత్రమే ఉన్నాయని... ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకొని ఏపీకి ప్రత్యేక హోదాను సాధించాలని సూచించారు.

విశాఖ రైల్వే జోన్ వెంటనే ప్రారంభమయ్యేలా చూడాలని సూచించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపేయాలని కోరారు. ఈ ఐదేళ్లు చాలా కీలకమని... ఇప్పుడు అభివృద్ధి చేయకపోతే రాష్ట్రం బాగుపడదని హెచ్చరించారు. రాష్ట్ర ఆదాయం పెరిగితేనే అభివృద్ధితో పాటు సంక్షేమానికి వీలవుతుందన్నారు. కొత్త ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడానికి... గత ప్రభుత్వం చేసిన అప్పుల కంటే ఎక్కువగా చేయాల్సి వస్తుందన్నారు.






# పార్టీ కార్యకర్తలు ఆశించిన గౌరవం వారికి దక్కలేదు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టిందని, ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంస్కరణలను అమలు చేసిందని, ఈ నేపథ్యంలోనే పార్టీ కార్యకర్తలకు తగిన గౌరవం లభించలేదని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఎంపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో సుపరిపాలన తీసుకు వచ్చామని పార్టీ రహితంగా పథకాలు అందజేశామని, ఈ నేపథ్యంలోనే కార్యకర్తలను నెగ్లెక్ట్ చేశామని చెప్పారు. 2009 లో వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత పది సంవత్సరాలు పాటు కార్యకర్తలే పార్టీకి అండగా ఉన్నారని, 2019 ఎన్నికల్లో పార్టీ అద్భుత విజయం సాధించడానికి కార్యకర్తలే కారణమని, కానీ ఈసారి కార్యకర్తల మనోభావాలను గుర్తించలేక పోయామని అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో మంచి విజయం సాధించిన కూటమికి, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పురందేశ్వరికి అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. తాము ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని అమర్నాథ్ చెప్పారు. కూటమికి ప్రజలు మంచి అవకాశం ఇచ్చారని, ప్రజలకు వారు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. కేంద్రానికి వీరి అవసరం ఉన్నందున, రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కావలసిన నిధులను కూడా రాబట్టుకొని రాష్ట్ర క్షేమం కోసం పనిచేయాలని కూటమినేతలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇక జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు అడగకుండానే సంక్షేమ కార్యక్రమాలను అందజేశారని, 99% మేనిఫెస్టోను అమలు చేశారని అయినప్పటికీ ఎన్నికల్లో ఇటువంటి ఫలితం రావడం తమ అందరిని ఆశ్చర్యానికి గురిచేసిందని అమర్నాథ్ చెప్పారు. అడక్కుండానే ప్రజలకు అన్నీ చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వలేదంటే, ప్రజలు ఇంకా ఏదో కోరుకుంటున్నారన్న భావన తమకు ఏర్పడిందని అమర్నాథ్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవస్థలో మార్పులు తీసుకు వచ్చామని, దీనిని కూడా ప్రజలు స్వాగతించలేదన్న భావన కలుగుతోందని ఆయన చెప్పారు. ప్రభుత్వాన్ని ప్రజల కాళ్ల దగ్గరికి తీసుకు వచ్చిన, ఎన్నికల్లో ప్రజలు తమకు ఇలాంటి తీర్పు ఇవ్వటం బాధాకరమని అమర్నాథ్ అన్నారు. దీనిమీద సుదీర్ఘమైన చర్చ జరగాలని, ఓటమికి కారణాలను పూర్తిస్థాయిలో అన్వేషించే కార్యక్రమాన్ని చేపడతామని అమర్నాథ్ తెలియజేశారు. ఇటువంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

ఇలా ఉండగా విశాఖను పరిపాలన రాజధానిగా చేయాలని జగన్మోహన్ రెడ్డి ఆలోచించారని ఈ అంశం ప్రభుత్వానికి రెఫరండం అని అమర్నాథ్ అన్నారు. మూడు రాజధానులు ప్రకటించినా అమరావతికి మేము ఎప్పుడు వ్యతిరేకం కాదని అమరావతితోపాటు విశాఖ నగర అభివృద్ధికి కృషి చేస్తామన్నామని అమర్నాథ్ తెలియజేశారు. తమ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు త్వరిత గతిన పూర్తి చెయ్యాలని కోరారు.

కాగా ఎన్నికల్లో ఓట్ షేర్ 100% జరిగిందని, సామాజిక వర్గాలు, ప్రాంతీయ తత్వాలు గురించి ఎవరు ఆలోచించలేదని, కూటమికి ఓటేస్తే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతుందని తెలిసిన గాజువాక ప్రజలు కూటమికే ఓటు వేశారని అమర్నాథ్ అన్నారు. ఇప్పటికైనా కూటమి భాగస్వామ్య పార్టీలు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా చూడాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో విజయం సాధించిన పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తాము ఎవరిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడమని ప్రకటించారని, ఈ ప్రకటన వచ్చిన 48 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులపై దాడులు జరుగుతున్నాయని, వీటిని అరికట్టే బాధ్యత పవన్ కళ్యాణ్ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దాడుల సంస్కృతి ప్రజా స్వామ్యానికి మంచిది కాదని, కార్యకర్తలను వేధిస్తే చూస్తూ సహించబోము అని. అమర్నాథ్ హెచ్చరించారు

కాగా ఈవీఎంలు ట్యాంపరింగ్లు జరిగాయి అన్న ప్రచారం అర్థరహితమని అమర్నాథ్ చెప్పారు. ప్రతిపక్షంగా ప్రభుత్వా నికి ఏడాది సమయం ఇస్తామని, హామీలు నిల బెట్టుకోకపోతే ప్రభుత్వాన్ని ఎండగడతామని అమర్నాథ్ చెప్పారు. వాయిస్ ఆఫ్ ది వాయిస్ లెస్ అనే మా అధినాయకుడు చెప్పిన మాటకు కట్టుబడి ప్రజా సమస్యలపై మా పోరాటం కొనసాగుతుందని అమర్నాథ్ వెల్లడించారు.

ఏది ఏమైనా వైసిపికి 40% ఓట్ షేర్ యధావిధిగా ఉందని అక్కడి నుంచే మళ్లీ మేము బలపడతామని అమర్నాథ్ చెప్పారు.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.ravi kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారు మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.